17వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
గురువారం 4 ఏప్రిల్ 2024 పేజీలు 10

## ఒకే దేశం -ఒకే చట్టం

# ప్రధాని మోడీకే సాధ్యం

- కరోనా సమయంలో ప్రజలకు అండగా నిలిచిన ప్రధాని మోడీ
- ప్రధాని మోడీ గెలుపు దేశానికి అవసరం
- మాజీ మంత్రి ఈటల రాజేందర్




కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :మల్కాజిగిరి పార్లమెంట్ ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో ని డిఫెన్స్ కాలనీ పార్క్, ఉదయ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్, మారుతి నగర్ కాలనీ లైబ్రరీ లో ఏర్పాటు చేసిన బ్రేక్ఫాస్ట్ మీటింగ్ (టిఫిన్ బైటక్) లో పాల్గొన్న బిజెపి మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి , -బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధు సూదన్ రెడ్డి లు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ గారు మాట్లాడుతూ కరోనా మంత్రిగా మొట్టమొదటి కరోనా పేషంట్ ను స్వయంగా వెళ్లి కలిసిన మొదటి మంత్రిని నేను. కష్టకాలంలో అండగా ఉన్నాను. ప్రధాని మోదీ పేదవాళ్లకు కరోనా సమయం నుండి 5 కేజీల బియ్యం అందిస్తున్నారు. ఇంకా 5 ఏళ్లు ఇస్తమంటున్నారు. కరోనా మహమ్మారి మిగతా 2లో

## అక్రమ నీటి దందాను

# అరికట్టండి

- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- ఇష్టారాజ్యంగా బోర్లు వేసి నీటిని తరలిస్తుంటే పట్టించుకోరా?
- అధికారులపై మండిపడ్డ ఎమ్మెల్యే
- అక్రమ బోర్లను వెంటనే తొలగించండి అధికారులకు ఆదేశం



అల్లాపూర్, మేజర్న్యూస్ : కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సబ్దర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్లలో ఇష్టానుసారంగా బోర్లు వేసి నీటిని తరలిస్తుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు సోద్యం చూస్తున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అగ్రహం వ్యక్తం చేసారు. బుధవారం స్థానిక కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్, మిగతా 2లో



## అధికారుల అండదండలు...

# అక్రమ నిర్మాణాలు బోలెడు



- నోటీసులు ఇస్తారు... చేతులు దులుపుకుంటారు
- అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు అందినా పట్టించుకోని వైనం
- అధికారులకు నచ్చకపోతే అక్రమ నిర్మాణమని కూల్చివేతలు
- సారుకు సర్ది చెప్పుకో... అక్రమ నిర్మాణం కట్టుకో
- బిఆర్ఎస్ నాయకుల అండదండలతో అతిపెద్ద అక్రమ నిర్మాణాలు



మల్కాజిగిరి మేజర్ న్యూస్: మల్కాజ్గిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ లో అవినీతి లీలలకు అంతులేకుండా పోయింది. అనుమ తులు ఒకలా... నిర్మాణాలు మరొకలా జరుగుతున్న అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా నిద్రావస్తలో మునిగిపోయారు. మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోని పలు డివిజన్ లలో విపరీతంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వివరించడం పట్ల పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. మిగతా 2లో

## మత సామరస్యానికి ప్రతీక

# ఇఫ్తార్ విందు

ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మిగతా 2లో

# ఒకే దేశం -ఒకే చట్టం ప్రధాని మోడీకే సాధ్యం

**మొదటి పేజి తరువాయి :**
కాలంలో ప్రతీ ఒక్కరికీ తిండికి లోటు లేకుండా మనిషికి ఐదు కేజీల చొప్పున బియ్యం ఇచ్చారు మోదీ. రెక్కాడితే కానీ డొక్కాడని ప్రజానీకానికి ఉచితంగా కరోనా వ్యాక్సిన్ ఇప్పించారు మోదీ. ఎంతో అభివృాఎద్ధి చెందిన దేశాలు కూడా ఉచితంగా కరోనా వ్యాక్సిన్ పంపిణీ చేయలేకపోయాయి. అలాంటిది మనదేశం ఇతర దేశాలకు కూడా కరోనా వ్యాక్సిన్స్ అందించి ఆదుకుంది.గతంలో బ్యాంకులంటే తెలియని పేద ప్రజానీకానికి కూడా జన్ ధన్ ఖాతాల ద్వారా జీరో బ్యాలెన్స్ ఎకౌంట్లు ఓపెన్ చేయించారు ప్రధాని మోదీ. నేడు ప్రతీ చిన్న వ్యాపారులు కూడా డిజిటల్ పద్దతిలో ఫోన్‌పే ద్వారా సులువుగా డబ్బు ట్రాన్సఫర్లు చేసుకుంటున్నారు. ప్రధాని మోదీ 2 లక్షల 50 వేల దే ఇళ్లు అర్బన్ హౌసింగ్ కింద తెలంగాణకు మంజూరు చేస్తే అవికూడా కెసిఆర్ కట్టలేకపోయాడు. ఒకే దేశం ఒకే చట్టం అమలులోకి తెచ్చిన వ్యక్తి నరేంద్ర మోదీ.రామమందిరం నిర్మా ణం చేసి మన సంస్కృాఎతి సాంప్రదాయాలు కాపాడారు.ఇంతటి గొప్ప నేత అయిన నరేంద్రమోదీని మనం గెలిపించుకో వలసిన అవసరం ఉంది. అందుకే ఇప్పుడు రాబోయే పార్లమెంటు ఎన్నికలలో బీజేపీ పార్టీని కమలం పువ్వు గుర్తుకే ఓటేసి గెలిపించవలసిందిగా ప్రజలను కోరారువంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూచంపాపేట్ డివిజన్ పరిధిలో గడచిన మూడు సంవత్సరా లలో దాదాపు 55 కోట్లు నిధుల తో వివిధ అభివృాఎద్ధి పనులకు శంకు స్థాప నలు చేయడం జరిగిం దన్నారు. ముఖ్యంగా మహేశ్వరం నియోజక వర్గం ఇన్నర్ రింగ్ రోడ్డు వెలుపల నుండి జిల్లేలాగుడా మీర్ పెట్, బాలాపూర్, పహాది షరీఫ్, హస్తినాపురం, రెడ్డి నగర్, చింతలకుంటా తదితర ప్రాంతాల నుండి మన చంపాపేట్ డివిజన్ లోకి వస్తున్న వరద నీరు చాలా పెద్ద ఎత్తున వస్తున్నయి ఇక్కడి లోతట్టు ప్రాంతాలలో చిన్న చిన్న రోడ్లు ఉన్న కారణంగా డివిజన్ లోని చాలా ప్రాంతాలు నెల రోజుల పాటు వరదనీటిలోనే చిక్కుకొని పోవడం జరిగింది, కావున అలాంటి వరదలు రాకుండా శాశ్వత పరిష్కరం చూపవలసిన అవసరం ఉంది అని మంద మల్లమ్మ ఫంక్షన్ హాల్ నుండి సాగర్ రింగ్ రోడ్డు, ఎల్బీనగర్ చౌరస్తా నుండి కామినేని హాస్పిటల్, నగోల్ మీదుగా మూసి నదిలోకి ఇన్నర్ రింగ్ రోడ్డు వెంబడి ఒక టన్నల్ ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

దీనికి స్పందించిన ఈటెల రాజేందర్ ఎన్నికల అనంతరం కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్మిస్తామని కాలనీ వాసుల కు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి చంపపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సద్ది సందీప్ రెడ్డి, లింగాల దశరథ గౌడ్, గూడూరు అవినాష్ రెడ్డి, రాంపురం శ్రీనివాస్, పాశం శ్రీశైలం, సిల్వర్ అనిల్, వెంకటేష్ ముదిరాజ్, బీరప్ప, శ్రీనివాస్ నాయుడు, సాయి ప్రసాద్, అంజి, సుమిత్, శ్రీధర్ గౌడ్, వేణు గౌడ్, గిరి యాదవ్, వేణుగోపాల్, శ్రావణ్ కుమార్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు రజిత, మహిళ నాయకులు నాయకురాలు విజయశ్రీ చౌదరి, కవిత, మరియు వివిధ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అధికారుల అండదండలు... అక్రమ నిర్మాణాలు బోలెడు

**మొదటి పేజి తరువాయి :** వినాయక నగర్ డివిజన్ పరిధిలోని నాగలక్ష్మి ఫంక్షన్ హాల్ పక్కన,మధుర నగర్ లో నిబంధనలు విరుద్ధంగా బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణం విషయంలో బి ఆర్ ఎస్ నాయకుల అండదండలతో నడుస్తున్నప్పటికీ మున్సిపల్ అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరించడం పట్ల పలు విమర్శలకు తావిస్తుంది. మున్సిపల్ అధికారులు భారీ మొత్తంలో డబ్బులు తీసుకున్నారా అని స్థానికులను ఆలోచింపచేస్తుంది.

**నోటీసులతో కాలక్షేపం ...** మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ లో చైన్ మెన్ మొహమ్మద్ హవా నడుస్తుంది. టౌన్ ప్లానింగ్ పై స్థాయి అధికారులతో సంబంధం లేకుండా ఏదైనా అక్రమ నిర్మాణం దగ్గరకు వెళ్తే తన జేబులు తడిపితే నిర్మాణం విషయం పై స్థాయి అధికారులకు తెలియకుండా బహు జాగ్రత్తగా వ్యవహరిస్తాడు. ఒకవేళ అక్రమ నిర్మాణదారుడు గట్టిగా మాట్లాడితే అతని భరతం పడతాడు ఆ భవనానికి పాతదైన, కొత్తదైన నోటీసులు ఇచ్చేంతవరకు పెద్ద సార్లను వదిలిపెట్టడు. ఒక నోటీస్ ఇచ్చాక అక్రమ నిర్మాణదారుడు చైన్ మెన్ మొహమ్మద్ ను కలిసి మామూలు ఇచ్చినట్టయితే రెండో నోటీస్ ఊసే ఉండదు. మొదటి నోటీస్ ఇచ్చినాక కూడా అక్రమ నిర్మాణదారుల్లో ఎలాంటి చలనం లేదంటే వారి పని అయిపోయినట్టే వారి నిర్మాణాన్ని కూల్చివేసే వరకు పెద్ద సార్లను వదిలిపెట్టకుండా నోటీసులను పంపిస్తూనే ఉంటాడు. చైన్ మెన్ మహమ్మద్ పై చర్యలు ఎక్కడ ..మల్కాజ్గిరి టౌన్ ప్లానింగ్ పరిస్థితి ప్రస్తుతం ఆగమ్య గోచరంగా మారింది. చైన్ మెన్ మహమ్మద్ లీలలు రోజురోజుకు పెరిగిపోతుండడంతో టౌన్ ప్లానింగ్ డిప్యూటీ సిటీ ప్లానర్ సెక్షన్ ఆఫీసర్ లు కూడా అతని ఆగడాలను అడ్డుకోలేకపోతున్నారు. ఒక్కడే చైన్ మెన్ కావడం తాను చెప్పిందే టౌన్ ప్లానింగ్ అధికారులు వినడంతో ఆయన జేబులు మూడు పూలు ఆరు కాయలుగా నిండిపోతున్నాయి. ప్రస్తుతం మల్కా జిగిరి టౌన్ ప్లానింగ్ పై ఏసీబీ అధికారుల నిఘా కూడా పెద్ద మొత్తంలో ఉందని అతి త్వరలోనే అవినీతి తిమింగలాలను పట్టుకునేందుకు వారు వల వేసినట్లుగా స్థానికులు గుసగుసలా డుకుంటు న్నారు.

# హిందూ ముస్లింల మధ్య సోదర భావం పెంపొందించేందుకు ఇఫ్తార్ విందులు

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు





మాదాపూర్,మేజర్ న్యూస్ : మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని ముహమ్మద్ అలీ షబ్బీర్ ,చేవెళ్ల ఎంపీ డాక్టర్.జి.రంజిత్రెడ్డిలు అన్నారు. బుధవారం శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో మాదాపూర్ డివిజన్ పరిలోని ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్ నిర్వహించిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిధులుగా తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,ఓబీసీ,మైనార్టీ శాఖల ప్రధాన సలహాదారులు జనాబ్ ముహమ్మద్ అలీ షబ్బీర్ ,చేవెళ్ల ఎంపీ డాక్టర్.జి.రంజిత్రెడ్డి ,ఎంబీసి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ .జేరిపేటి జైపాల్ హాజరయ్యారు. అనంతరం సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు.సర్వ మతాల సంప్రదాయాలకు ఆచార వ్యవహారాలకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తోందని, ముస్లిం మైనారిటీల అభివృాఎద్ధి సంక్షేమం కోసం పలు పథకాలను సీఎం రేవంత్ రెడ్డి అమలుపరుస్తున్నట్లు చెప్పారు. లౌకికవాదాన్ని కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆయన తెలిపారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**మొదటి పేజి తరువాయి :**

మత సామరస్యానికి ప్రతీక అని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తార నగర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అబీబ్ బాయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్– ఏ –ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు.సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ విరేశం గౌడ్, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అబీబ్ బాయ్,అన్వర్ షరీఫ్ ,అహ్మద్, నటరాజు, రవి యాదవ్,రహీం బాయి, సయ్యద్ మీరు అలీ,సయ్యద్ పాషా, నయీమ్, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నీటి దందాను అరికట్టండి

**మొదటి పేజి తరువాయి :**మెడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ సఫ్దానగర్ ఇ బ్లాక్లో పర్యటించారు. పదుల కొద్ది బోర్లు వేసి చెరువులోంచి పైపులు ద్వారా అక్రమ నీటి దందాను నడువుతున్న బోర్లపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఎమ్మెల్యే ఆవేధన వ్యక్తం చేసారు. సఫ్దార్నగర్ ఇ బ్లాక్ ప్రజలు ఆగ్రహంతో పలు అక్రమ బోర్ల పైపులను కట్చేసి ధ్వంసం చేసారు. అసలే మంజీర వాటర్లేక తీవ్ర ఇబ్బందితో ఉంటే, ఈ అక్రమ బోర్లతో ఇండ్లలో ఉన్న బోర్లు కూడా వాటర్ రావడం లేదని స్థానిక ప్రజలు ఆవేధన వ్యక్తం చేసారు. అక్రమంగా ట్యాంకర్ల ద్వారా భూగర్భ జలాలను తరలిస్తుండటంతో బోర్లు ఎండిపోయి వాటర్ సమస్యతో ఇబ్బందిగా ఉందని సఫ్దార్ నగర్ ఇ బ్లాక్ ప్రజలు నా దృాఎష్టికి తీసుకు రావడంతో ఈ రోజు సబ్దర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్లలో పర్యటించానని ఎమ్మల్యే అన్నారు. సంబంధిత అధికారులతో త్వరలోనే అక్రమ బోర్లను తొలగిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అతి త్వరలో మంజీర వాటర్ద్వారా తాగునీటి సమస్య పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, అబ్దుల్ హమీద్, ఇ బ్లాక్ ప్రజలు కృాఎష్ణ, శంకర్, గణపతి, జోగారావు, చిరంజీవి, రాఘవేంద్ర అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# గౌడ్‌లకు లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించాలి

## గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ డిమాండ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాష్ట్రంలో 40 లక్షల జనాభా ఉన్న గౌడ్ లకు కాంగ్రెస్ పార్టీ ఒక్క లోక్ సభ స్థానం కేటాయించకపోవడం అత్యంత హేయమైన చర్యగా తాము పరిగణిస్తున్నామని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ ఆవేదన చెందారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ నుండి మధుయాష్కి , పొన్నం ప్రభాకర్లకు లోక్ సభ సభ్యులుగా కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించిందని గుర్తు చేశారు. ప్రస్తుతం సొంత రాష్ట్రంలో తెలంగాణ వ్యక్తుల సారథ్యంలో నడుస్తున్న కాంగ్రెస్ పార్టీ, రానున్న లోక్సభ ఎన్నికల్లో గౌడ్ లను అభ్యర్థులుగా పరిగణలోకి తీసుకోవడం వివక్షగా భావిస్తున్నామని అన్నారు. బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు లోక్సభ అభ్యర్థుల ఎంపికలో సామాజిక న్యాయం పాటిస్తే, కాంగ్రెస్ పార్టీ మాత్రం తిలోదకాలు ఇచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా కళ్లు తెరిచి ప్రకటించనున్న స్థానాలలో గౌడ్లకు అవకాశం ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో గౌడ కుటుంబాల చేతిలో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదని అంబాల నారాయణ గౌడ్ హెచ్చరించారు.

# బయో క్లబ్ సోడాస్ ప్రపంచంలోని మొట్టమొదటి భారతీయ తయారీ డ్రింక్స్



హైదరాబాద్,మేజర్ న్యూస్: దేశీయంగా చేసిన బయో బెవరేజెస్ శ్రేణిని బయో ఇండియా సంస్థ అధికారికంగా హైదరాబాద్ మార్కెట్లోకి ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది. బంజారాహిల్స్ లోని తాజ్ డెక్కన్ హోటల్లో జరిగిన కార్యక్రమం లో బయో బెవరేజెస్ ఆవిష్కర్త డాక్టర్ శ్రీనివాస్ అమర్నాథ్ మాట్లాడుతూ, తమ ఉత్పత్తులు సింథటిక్ రుచులు,రంగులు లేని సహజ సుగంధా లతో ఉంటాయని, సాంప్రదాయ ఉత్పత్తులతో పోలిస్తే అదే శాతంలో మత్తు ప్రభావాలను అందిస్తాయన్నారు. రెండు దశాబ్దాల నైపుణ్యం ఆర్ అండ్ డి నుండి వీటిని కానుకొన్నామని, డాక్టర్ శ్రీనివాస్ అమర్నాథ్ వివరించారు. బయో బెవరేజెస్ యొక్క ఫ్రాంచైజీ అయిన వ్ ఎస్ఎస్ బెవరేజెస్ ద్వారా బయో బెవరేజెస్ ఉత్పత్తులను తెలంగాణలో తయారు చేసి విక్రయిస్తున్నారు. టుడే'స్ స్పెషల్ బయో విస్కీ, డైలీస్ స్పెషల్ బయో బ్రాందీ వైల్డ్ ఫాక్స్ విస్కీ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అందుబాటు లో ఉన్న బ్రాండ్లు.బయో బెవరేజెస్ ఏ సింథటిక్ రుచులు రంగులను ఉపయోగించకుండా ఉత్తమ బొటానికల్స్, హై క్వాలిటీ స్పిరిట్స్,మాల్ట్ బయో ఆల్కలాయిడ్స్తో తయారుచేయబడ్డాయి. నేను ప్రపంచంలో వినియోగదారుల ఎంపికను దృష్టిలో ఉంచుకుని మొదటిసారిగా బయో లిక్కర్ ను అభివృద్ధి చేసానని డాక్టర్ శ్రీనివాస్ అమర్నాథ్ వివరించారు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి ఉత్తమ వైద్యుడు వృక్షశాస్త్రజ్ఞుడు, ఇందిరా గాంధీ ప్రియదర్శిని ప్రెసిడెంట్ అవార్డు తో సత్కరించబడిన డాక్టర్ శ్రీనివాస్ అమర్నాథ్ మాట్లాడుతూ, మద్యపాన సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రోగులను తాను తరచుగా చూస్తుంటానని, బయో బ్రాండ్స్ ను రూపొందించ డానికి అమెరికా వివిధ దేశాలలో ఎన్నో సంవత్సరాలు రిసెర్చ్ చేసి, అమెరికా లో ఫెడరల్ గవర్నమెంట్ చే అప్రూవల్



పొంది బయో బెవరేజెస్ ని కనిపెట్టడంలో విజయం సాధించామన్నారు. మన భారత దేశంలో వివిధ రాష్ట్రాల్లో బయో బెవరేజెస్ కస్టమర్లకి అందుబాటులో ఉన్నాయని డాక్టర్ శ్రీనివాస్ అమర్నాథ్ తెలిపారు. తెలంగాణ ఫ్రాంచైజీ వివిఎస్ఎస్ బేవరేజెస్ యొక్క ఆపరేషన్స్ మేనేజర్ ప్రదీప్ మాట్లాడుతూ, వివిధ రకాల బ్రాండ్లకు వినియోగదారులు ప్రాధాన్యతనిస్తూ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్ లలో తెలంగాణ ఒకటి. వినియోగదారుల ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని, మేము మా మొట్టమొదటి బాయో బెవరేజెస్ శ్రేణి ఉత్పత్తుల ను పరిచయం చేసాము, తెలంగాణ మాకు కీలకమైన మార్కెట్గా ఉన్నందున, ఈ అద్భుత మైన ఆవిష్కరణను తెలంగాణ కు అందించడానికి మేము చాలా సంతోషిస్తున్నామని ఆయన వివరించారు. సంస్థ మేనేజింగ్ డైరక్టర్ శ్రీనివాస రాయలు మాట్లాడుతూ..ఇటీవల యూఎస్లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో బయో బెవరేజెస్ ప్రశంసలు అందుకున్నాయన్నారు. పరిశోధన, అభివృద్ధి, మార్కెటింగ్లో గణనీయమైన పెట్టుబడులు పెట్టడం, ప్రపంచవ్యాప్తంగా పరిశోధన అభివృద్ధి కోసం ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10 మిలియన్ డాలర్లు ఖర్చు చేసినట్టు ఆయన వివరించారు. బయో పురస్కారాలు: వైన్ అండ్ స్పిరిట్స్ హోల్సేలర్ ఆఫ్ అమెరికా స్పిరిట్స్ టేస్టింగ్ పోటీల్లో 75 వ వార్షిక కన్వెన్షన్, ఎక్స్పోజిషన్లో రజతాన్ని సాధించింది. యూఎస్ఏలో వైన్, స్పిరిట్స్ హోల్సేలర్స్ నుండి స్పిరిట్ టేస్టింగ్ పోటీలో విజేత. బయో విస్కీకి ది సిల్వర్ అవుట్స్టాండింగ్ –విస్కీస్ ఆఫ్ ది వరల్డ్ అవార్డు లభించింది.బార్టెండర్ స్పిరిట్స్, అవార్డ్స్లో బయో డిలైట్ రమ్కు సిల్వర్ లభించింది.బార్టెండర్ స్పిరిట్స్, అవార్డ్స్లో బయో క్లబ్ వోడ్కాకు డబుల్ గోల్డ్ లభించింది.

# క్యాన్సర్ కణితిని తొలగించి రోగి ప్రాణాలను కాపాడిన మెడికవర్ కాన్సర్ ఇనిస్టిట్యూట్ వైద్యులు




హైదరాబాద్ మేజర్ న్యూస్: ఖమ్మం జిల్లాకు చెందిన రావు వయసు 65 సంవత్సరాలు దగ్గు మరియు శ్వాస పీల్చుకోవడంలో ఇబ్బంది పడుతూ మెడికవర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డాక్టర్ పవన్ కుమార్ జొన్నడ , సర్జికల్ ఆంకాలజిస్ట్ ని సంప్రదించడం జరిగింది. అతన్ని పరీక్షించిన డాక్టర్ స్కానింగ్ చేయించడం జరిగింది. అందులో అతనికి ఊపిరితిత్తుల క్యాన్సర్ కణితి ఉన్నదీ అని గుర్తించడం జరిగింది. సాధారణంగా ఇటువంటి పేషెంట్స్ లో చాలామంది పెద్ద కోతతో ఛాతి కుహరాన్ని తెరిచి ఊపిరితిత్తుల లోబ్ మరియు కణితి తీసేయడం జరుగుతుంది. కానీ మేము ఈ పేషెంట్ లో అతి తక్కువ కోతతో (మినిమల్లీ ఇన్వేసివ్ సర్జరీ ద్వారా) ఊపిరితిత్తు లలో ఉన్న క్యాన్సర్ కణితిని తొలగించి రోగి ప్రాణాలను కాపాడటం జరిగింది. వయసురీత్యా అతనికి ఇటువంటి సర్జరీ అతనికి ఎంతో ఉపయోగపడుతుంది. అనంతరం డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ, ఊపిరితిత్తుల లోబ్ తీసేయడం, క్యాన్సర్ కణితిని తొలగించడం లాంటి సర్జరీలేవైనా ఇంతకుముందు అయితే పెద్ద కోతతో ఛాతి కుహరాన్ని తెరిచి చేసేవాళ్లు. ఇందుకోసం ఎటువైపు సమస్య ఉందో అటు పక్క భుజం కింద సగం యు ఆకారంలో పెద్ద గాటు పెడ్తారు. కోత పెద్దగా ఉంటుంది కాబట్టి ఈ సర్జరీ వల్ల నొప్పి ఎక్కువగా ఉంటుంది. రక్తస్రవం కూడా ఎక్కువే. సర్జరీ తరువాత పేషెంటు కోలుకోవడానికి కూడా ఎక్కువ సమయం పడుతుంది. ఓపెన్ సర్జరీ చేయించుకున్న తరువాత వారం నుంచి 10 రోజులు హాస్పిటల్లో ఉండాలి. సర్జరీ తరువాత ఎప్పటిలా కోలుకోవడానికి 3 నెలలు పడుతుంది. పూర్తి స్థాయి రికవరీ ఉండదు. ఈ సర్జరీ ద్వారా



థొరాకోటోమీ చేస్తారు. అంటే భుజం కింద పెద్ద కోత పెట్టడం. ఇందుకోసం 4 కండరాలను కట్ చేయాల్సి ఉంటుంది. కాబట్టి సర్జరీ తరువాత ఈ కండరాలు బలహీనం అయ్యే అవకాశం ఉంటుంది .భుజం పనితీరు తగ్గేందుకు ఆస్కారం ఉంటుంది. ముఖ్యంగా మనం ఇప్పుడు చేసిన సర్జరీ హాస్పిటల్ లో 3 రోజులుంటే సరిపోతుంది. చిన్న కొతతో మనం ఊపిరితిత్తుల లోబ్ కణితిని తొలగించడం దానికి కేవలం రెండు కుట్లు మాత్రమే పడ్డాయి. ఒకట్రెండు వారాల్లో కోలుకుంటారు ఖర్చు కూడా తక్కువ అవుతుంది అని అన్నారు. ఈ యొక్క సర్జరీ వల్ల ఊపిరితిత్తులకు ఇన్ఫెక్షన్ సోకటం తగ్గుతుంది మరియు ఎక్కువ రోజులు వెంటిలేషన్ అవసరం పడదు. రోగి త్వరగా కోలుకొని సాధారణ స్థితికి వస్తారు. పేషెంట్ అతని కుటుంభం సభ్యులు డాక్టర్ పవన్ కి ధన్యవాదములు తెలిపారు.

# సమాజ హితం కోసం విద్యార్థులు పనిచేయాలి



**- నిజాం కళాశాలలో ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి**

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అమరవీరుల ఆశయాల స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలని నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. బీమా కోరారు . బీసీ సెల్ ఆధ్వర్యంలో నిజాం కళాశాలలో తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య జయంతి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి .బీమా పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రొఫెసర్ బి. బీమా మాట్లాడుతూ అమరవీరుల త్యాగ ఫలితమే నేటి ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం నుంచి స్వాతంత్ర పోరాటం వరకు జరిగిన అనేక ఉద్యమాల్లో ఎంతోమంది తమ ఆత్మ బలిదానం చేశారని వివరించారు. ఉన్నత ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశం కోసం, సమాజ హితం కోసం విద్యార్థులు పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో నిజాం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. ఉపేందర్ రెడ్డి, బీసీ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ రిజిస్ట్రార్ గీత, లైబ్రరీఎన్ కుమార్, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ రేణుక, హిస్టరీ హెడ్ డాక్టర్ పాండయ్య, ఈ ఓ సి కోఆర్డినేటర్ డాక్టర్ డి. తిరుపతి, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ పరంధాములు, ఎవల్యూషన్ ఆఫీసర్ స్వాతి , స్టూడెంట్స్ అడ్వైజర్ మహమ్మద్ అలీ, ఫ్యాకల్టీ మెంబర్స్ డాక్టర్ ఆరుట్ల జానకి రెడ్డి, బిక్షపతి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేపి.వివేకానంద్



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ పరిధి బహదూర్ పల్లిలోని మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్ లో బుధవారం సూరారం నివాసులు వరాల రాజ్ కుమార్ కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి వివేకానంద్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఏళ్ళుగారి సత్యనారాయణ, భారత్ కుమార్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ సీనియర్ నాయకులు మైసిగారి వెంకటేష్, శివనురి మల్లేష్, మునిసిపల్ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్ నాయకులు సుంకరి వినోద్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులకు శుభాకాంక్షలు - నివేదిత సాయన్న



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం వెస్ట్ మారేడ్ పల్లి ఎల్ఐసీ కాలనీకి చెందిన మారబోయిన లక్ష్మి, యాదగిరిల కుమార్తె సౌందర్య వివాహం ఎంసీహెచ్ కమ్యూనిటీ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ పెళ్లికి బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు నివేదిత హాజరాయి వధూవరులకు శుభాకాంక్షలు అందజేశారు. నూతన దంపతులిద్దరూ నిండునూరేళ్లు చల్లగా ఉండాలని నివేదిత ఆకాంక్షించారు. ఈ వివాహంలో బీఆర్ఎస్ నాయకులు పనస సంతోష్, మురళి యాదవ్, భాస్కర్ ముదిరాజ్, వంగల మల్లేశ్, గజ్జెల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల కబ్జాకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి : బీజేపీ ఎన్ఎంసీ యూనిట్ సభ్యులు



దుండిగల్ మేజర్ న్యూస్ :ప్రభుత్వ భూముల కబ్జాకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ ఎన్ఎంసీ యూనిట్ సభ్యులు బుధవారం డిప్యూటీ ఎమ్మార్వో కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 191, నిజాంపేట్ నందు 125 గజాలకి అనుమతి తీసుకొని 190 గజాల్లో (65 గజాల ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని) అపార్ట్మెంట్ నిర్మాణం చేపట్టారని అన్నారు. డిసెంబర్లో కూల్చివేసిన మళ్లీ చేపట్టిన నిర్మాణాలు అలాగే అధికారుల నిర్లక్ష్యంతో 400 గజాల్లో ప్రభుత్వ భూమి ఆక్రమణ, రేకుల షెడ్డు, ప్రభుత్వ భూములో 8 బేస్మెంట్ల నిర్మాణం తక్షణమే కూల్చివేసి ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకోవాలని కోరారు.

## ప్రజల వెంటే ఉంటా.. ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతా : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్ మేజర్ న్యూస్ : నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల తన దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అదే విధంగా వివిధ శుభ కార్యాలకు రావాలని ఎమ్మెల్సీకి ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# జిహెచ్ఎంసి ఆస్తి పన్ను వసూళ్లలో సరికొత్త రికార్డు

- సమిష్టి కృషితోనే సాధ్యమైనదని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ వెల్లడి
- ఆస్తి పన్ను వసూలకు కృషి చేసిన అధికారులకు సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించిన కమిషనర్




హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): ఆస్తిపన్ను వసూళ్లలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) రికార్డ్ స్థాయిలో అద్భుతమైన వసూళ్లను సాధించిందని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు.జిహెచ్ఎంసి 2023-24 సంవత్సరానికి రికార్డ్ స్థాయిలో ఆస్తి పన్ను వసూలైన నేపథ్యంలో, అందుకు కృషి చేసిన అధికారులు సిబ్బందికి బుధవారం బంజారా హిల్స్ లోని బంజారా భవన్ లో అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ...గతంలో కంటే ఎక్కువ , లక్ష్యాన్ని మించి పన్ను వసూలు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎన్నో అభివృద్ధి పనులను ద్వారా ప్రజలకు మౌలిక వసతులు కల్పన సుస్థిర అభివృద్ధికి జరగాలంటే పన్నుల వసూలు సవ్యంగా కావాలన్నారు.2022-23 ఆర్థిక సంవత్సరం వరకు ఆస్తి పన్ను బకాయిలపై వన్ టైమ్ సెటిల్మెంట్ () పథకం అమలుతో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు ఆయా సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పన్ను చెల్లింపుదారులను ప్రోత్సహించడంతో ఈ ఏడాది దాదాపు రూ.300 కోట్లకు పైగా పన్ను వసూళ్లు జరిగిందని తెలిపారు. వివిధ కేటగిరీ ఉద్యోగు లు పూర్తి బాధ్యత,శ్రద్ధతో భాగస్వాములైనారని, జోనల్ స్థాయిలో క్షేత్ర పరిధిలో మైక్రో ప్లానింగ్ అమలు చేయడంతోఈ ఫలితాలను చూసామని, పన్నుల వసూళ్లలో భాగస్వాములైన ప్రతి ఒక్కరిని ఈ సందర్భంగా కమిషనర్ అభినందించారు.గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది రూ. 261 కోట్లకు పైగా ఆస్తిపన్ను అదనంగా వసూలైందన్నారు. గత సంవత్సరం 2022-2023 లో ఆస్తి పన్ను సేకరణ రూ. 1660.38 కోట్లు కాగా, 2023-2024 సంవత్సరం 1921.58 కోట్ల రూపాయల పన్ను వసూలైందన్నారు.చివరిరోజైన మార్చి,31న 129.35 కోట్ల రూపాయల పన్ను వసూళ్లు నమోదు అయిందని తెలిపారు. ఎర్లీ బర్డ్ అమలుతో గత ఏడాది 740 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని, ఈ సంవత్సరం 800 కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని అంచనా వేసామన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి అనుకున్న లక్ష్యం సాధించాలని కోరారు. వాస్తవంగా జిహెచ్ఎంసికి ఆస్తి పన్ను ద్వారా రావాల్సిన ఆదాయం వచ్చేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్దామని అన్నారు.ఈ సందర్భంగా అత్యధికంగా పన్ను వసూల్లు చేసిన బిల్ కలెక్టరుకు, ట్యాక్స్ కలెక్షన్ ఇన్స్పెక్టర్లకు, డిప్యూటీ కమిషనర్లకు ప్రశంసా పత్రాలను కమిషనర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్లు, స్నేహ షబరిష్, శివ కుమార్ నాయుడు, కే శ్రీవాస్తవ, నళిని పద్మావతి , గీత రాధిక జయరాజ్ కెన్నెడీ, యడియాగిరి రావు, సత్యనారాయణ, జోనల్ కమిషనర్లు, రవి కిరణ్, అభిలాష అభినవ్ హేమంత్ బార్కడే,ముకుంద రెడ్డి వాల్యుయేషన్ ఆఫీసర్ మహేష్ కులకర్ణి డిప్యూటీ కమిషనర్ లు, ఏఎంసీలు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్‌క్రైమ్ బాధితులకు సైబర్ వారియర్స్ అండగా ఉండాలి : సీపీ అవినాష్ మహంతి



గచ్చిబౌలి మేజర్ న్యూస్ : సైబర్క్రైమ్ బాధితులకు స్థానిక పోలీస్స్టేషన్లో ఉండే సైబర్ వారియర్స్ అండగా నిలిచి.. వారికి కావాల్సిన సహకారాన్ని అందించాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి సూచించారు. ఆయా పోలీస్స్టేషన్లలోని సైబర్ వారియర్స్కు కొత్త నంబర్తో కూడిన సెల్ఫోన్లను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనరేట్ కార్యాలయం నుంచి కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ.. సైబర్ నేరాలు ప్రమాదకరంగా పెరుగుతున్నాయని, వాటిని ఎక్కడికక్కడే కట్టడి చేస్తూ మోసాల బారిన పడిన బాధితులకు వేగంగా సేవలందించేందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో చర్యలు తీసుకుంటుందన్నారు. ఇందుకు సైబర్ వారియర్లు కూడా మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు.సైబర్ బాధితులకు ఎక్కడ ఫిర్యాదు చేయాలో తెలియదని, స్టేషన్లో ఉండే వారియర్స్ ప్రత్యేకంగా సైబర్ బాధితులకు సంబంధించిన సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. సైబర్ క్రైమ్ బ్యూరో అందించిన ప్రత్యేక నంబర్లకు బాధితులు ఫోన్ చేయగానే స్పందిస్తూ.. వారికి తగిన మార్గనిర్దేశం చేయాలన్నారు. బాధితులకు 1930, సైబర్క్రైమ్.జీవోవి.ఇన్కు ఫిర్యాదు చేయించడం, వారి ఫిర్యాదు స్టేటస్ గూర్చి వివరించడం, ఎన్సీఆర్పీ పోర్టల్లో ఫిర్యాదు చేసే బాదితులను సంప్రదించి.. వారికి కావాల్సిన సమాచారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్క్రైమ్స్ ఇన్చార్జి డీసీపీ నర్సింహా, ఏసీపీ రవీందర్రెడ్డి, ఇన్స్పెక్టర్లు రమేశ్, రవి, నరేందర్, శంకర్రెడ్డి, అజయ్, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రీ ఈక్విల్ రెటినోల్ క్రీమ్ గాఢత పెంపు

## అధునాతన 0.3%, 0.5% రెటినోల్ గాఢత క్రీమ్‌లతో విస్తరణ

హైదరాబాద్: మేజర్ న్యూస్; వినూత్నమైన, సమర్థవంతమైన పరిష్కారాలను అందించడానికి అంకితమైన భారతదేశంలోని ప్రముఖ కాస్మోస్యూటికల్ బ్రాండ్ రీ ఈక్విల్, 0.3%, 0.5% రెటినోల్ సాంద్రతలను కలిగి ఉన్న అధునాతన సూత్రీకరణలతో దాని రెటినోల్ క్రీమ్ శ్రేణిని విస్తరించనున్నట్లు ప్రకటించింది.రెటినోల్ 0.3% క్రీమ్ చర్మ సమస్యలను పరిష్కరించడానికి మరియు ఎక్కువ చర్మ కణాల పునరుద్ధరణను ప్రోత్సహించడానికి 0.1% సూత్రీకరణ కంటే రెటినోల్ యొక్క అధిక సాంద్రతను అందిస్తుంది. ఈ ఎలివేటెడ్ ఫార్ములా అసమాన ఆకృతి, దృఢత్వం కోల్పోవడం మరియు అదనపు నూనె వంటి చర్మ సమస్యల స్పెక్ట్రమ్ను లక్ష్యంగా చేసుకుంటుంది, అదే సమయంలో పిగ్మెంటేషన్ను కూడా తగ్గిస్తుంది. ఇది వారి చర్మం యొక్క మృదుత్వాన్ని, ఆకృతిని మెరుగుపరచడానికి మరియు మొటిమలను నివారించడానికి కోరుకునే వ్యక్తులకు కూడా ఎక్కువ ప్రయోజనాలను అందిస్తుంది.ఈ లైనప్లోని రెండవ ఉత్పత్తి రెటినోల్ 0.5% క్రీమ్. శక్తివంతమైన సూత్రీకరణ చక్కటి గీతలు, ముడతలు, మచ్చలు మరియు నిస్తేజాన్ని ఎదుర్కోవడానికి రూపొందించబడింది, స్థిరమైన ఉపయోగంతో కనిపించే ఫలితాలను అందిస్తుంది. రెటినోల్ 0.5% ఫార్ములేషన్ మరింత శక్తివంతమైన ఫార్ములేషన్లు అవసరమయ్యే మొటిమలు మచ్చలు వంటి అధునాతన చర్మ సంరక్షణ సమస్యలను పరిష్కరించడానికి వినియోగదారులను అనుమతిస్తుంది. ఈ శక్తివంతమైన క్రీమ్తో దృఢమైన, మరింత మృదువైన చర్మాన్ని పొందండి.ముంబైకి చెందిన



కన్సల్టెంట్ డెర్మటాలజిస్ట్ మరియు రీక్విల్ ఇండియా సలహాదారు డా. అసీమ్ శర్మ ఇలా నొక్కిచెప్పారు, రెటినోల్ దాని బహుముఖ ప్రజ్ఞలో రూపాంతరం చెందుతుంది, యాంటీ ఏజింగ్ నుండి మొటిమల వరకు వివిధ చర్మ సమస్యలను పరిష్కరిస్తుంది.

# వినతి




తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్తుకు నూతన అధ్యక్షులుగా నియమితులైన డాక్టర్ రియాజ్ ను, తెలంగాణ జిల్లా గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల సంఘ అధ్యక్షులు కొక్కుల దేవేందర్,ప్రధాన కార్యదర్శి సోమశివయ్య, కోశాధికారి దాచేపల్లి బుచ్చయ్య,సహ కార్యదర్శి శ్రీమతి వై వేద కళ, జి రామయ్య, గ్రంథాలయ అభివృద్ధి సంఘ కోశాధికారి పానుగంటి మురళీకృష్ణ,సహ కార్యదర్శి బైరి నరసయ్య కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ, గ్రంథాలయ ఉద్యోగులకు పెన్షనర్లకు 010 పద్దు కింద ట్రెజరీ నుండి జీతాలు, పెన్షన్స్ ప్రభుత్వ ద్వారా చెల్లించాలని, హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని, జిల్లా గ్రంథాలయ సంస్థ కమిటీలో సభ్యులుగా పదవి విరమణ పొందిన గ్రంథాలయ సిబ్బందిని తీసుకోవాలని కోరనైనది.

## మంచినీటి పైపులైన్ల పనులను పరిశీలించిన రామన్ గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రామ్ కోటీలో జరుగుతున్న మంచినీటి పైపులైన్ల నిర్మాణ పనులను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జలమండలి డీజీఎం సన్యాసిరావు, మేనేజర్ మహేందర్ రెడ్డి లను జరుగుతున్న పనులపై వివరణ అడిగారు. వీలైనంత త్వరలో పైపులైను పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తేవాలని చెప్పారు. వేసవికాలం ప్రారంభమైన నేపథ్యంలో మంచినీరు కొరత ప్రజలకు కలగకుండా చూడాలని అన్నారు. పనులను నాణ్యతతో జరపాలని ఆదేశించారు. పలువురు నీటి కనెక్షన్లు డ్యామేజ్ కావడంతో వాటిని పునరుద్ధరించారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూసేలా ట్రాఫిక్ అధికారిని ఏర్పాటు చేయించి పనులకు ఆటంకం కలగకుండా రామన్ గౌడ్ చూశారు.

# గెలుపే లక్ష్యంగా పనిచెయ్యాలి

## బిజెపి నేత గౌతమ్ రావు.



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో నాంపల్లి నియోజకవర్గం నుండి భారతీయ జనతా పార్టీకి అత్యధిక ఓట్లు వచ్చేలా కృషిచెయ్యాలని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు పిలుపునిచ్చారు. అనంతరం బిజెపి నగర కార్యాలయంలో నిర్వహించిన నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ సమావేశానికి గౌతమ్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా గౌతమ్ రావు మాట్లాడుతూ నియోజకవర్గంలో లబ్ధిదారుల జాబితాను విడుదల చెయ్యాలని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో లబ్ధి పొందిన లబ్ధిదారులను కలవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో నేతలు భరత్, యాదగిరి రెడ్డి, పవన్ కుమార్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# ట్యాంక్ బండ్‌పై దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

▶▶ సామాజిక తెలంగాణ సాధనకై మరో పోరుకు బీసీలు సిద్ధం కావాలి ▶▶ పిడికెడు శాతం లేని అగ్రకులాల చేతిలో తెలంగాణ బందీ అయింది ▶▶ దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :నూటికి 90 శాతం జనాభా ఉన్న బహుజన కులాల త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రమని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో వేల మంది బడుగు బలహీన వర్గాలు బలిదానం చేస్తే సాధించిన తెలంగాణ, పిడికెడు శాతం లేని అగ్రకులాలకు వేలుబడిగా మారిందని, దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ లందరూ సామాజిక తెలంగాణ సాధన లక్ష్యంగా మరో పోరాటానికి సిద్ధం కావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు . బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాంకుర్మా ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, తొలి అమరవీరులు దొడ్డి కొమరయ్య 97వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ విముక్తి కోసం, వెట్టి చాకిరి నిర్మూలనకోసం, సమ సమాజ స్థాపనకే, భూమి, బుక్తి, విముక్తి కోసం నాలుగు వేల మంది అమరవీరులైతే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరవీరులు దొడ్డి కొమరయ్య కె దక్కిందని ఆయన అన్నారు. కొమురయ్య ఆశయ సాధన కోసం బడుగు బలహీన వర్గాలు ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు .ఆనాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుండి మొదలుకొని తొలిదశ, మలిదశ తెలంగాణ పోరాటాల్లో సబ్బండ కులాల వారే ముందుండి పోరాడారని అనేక త్యాగాలు, బలి దానాలు చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. బలిదానాలు బడుగులు చేస్తే ముఖ్యమంత్రి పీఠాలు, పరిపాలన పగ్గాలు మాత్రం పిడికెడు శాతం లేని అగ్రకులాలు దక్కాయన్నారు.వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని దొరలు, పటేళ్లు పంచుకుని పరిపాలిస్తున్నారని ఆయన అన్నారు, దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో బీసీ ఎస్సీ ఎస్టీలు రాజ్యాధికారాన్ని సాధించాలని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బహుజన మహనీయులైన దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ, సర్దార్ సర్వాయి పాపన్న, ప్రొఫెసర్ జయశంకర్, మారోజు వీరన్న, కృాఎష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహాలను ట్యాంక్ బండ్ పై నెలకొల్పాలని ఆయన డిమాండ్ చేశారు బీసీ మహనీయులపై ప్రభుత్వాలు వివక్షత చూపిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, గౌడ సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్, బీసీ ఏ కులాల అధ్యక్షులు ప్రొఫెసర్ బాగయ్య, ముదిరాజ్ సంగం రాష్ట్ర అధ్యక్షులు పిట్ల నగేష్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ బీసీ జన సేన రాష్ట్ర అధ్యక్షులు సింగం నగేష్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూదాని సదానందం, కార్యదర్శి జాజుల లింగం, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్, నాయకులు గణం నరసింహ, నరసింహనాయక్, పానుగంటి విజయ్, సిద్ధాంతం శ్యామల, దేవిక, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సర్టిఫికెట్ల ప్రధానం

## అందజేసిన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం మనోజ్ రెడ్డి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గత నెల మూడవ తేదీన జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో స్వచ్ఛందంగా సేవలందించిన 75 మంది వాలంటీర్లకు ప్రోత్సాహ సర్టిఫికెట్లను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం మనోజ్ రెడ్డి అందజేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో కాచిగూడ , బద్రుక కామర్స్ మరియు ఆర్ట్స్ విద్యార్థులకు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోజ్ రెడ్డి మాట్లాడుతూ... చదువుకునే వయస్సులోనే సమాజ హిత కార్యక్రమాల్లో పాల్గొనాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. చదువుతోపాటు సామాజిక బాధ్యత కూడా ఉండాలని అన్నారు. విద్యార్థులు ఎన్ఎస్ఎస్ శిక్షణలో భాగంగా పల్స్ పోలియో కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని వైద్యులకు సహకారంగా నిలవడం హర్షించదగిన విషయం అన్నారు. ఎంత ఎత్తుకు ఎదిగిన సమాజం పట్ల ప్రతి ఒక్కరికి కనీస బాధ్యత ఉండాలని, అప్పుడే సమాజంలో అన్ని వర్గాలు ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. ఎన్ఎస్ఎస్ అనేది చదువుకునే దశలో విద్యార్థులకు సమాజం పట్ల బాధ్యతతో ఉండాలని గుర్తు చేస్తుందని అన్నారు. ఎన్ఎస్ఎస్ ,ఎన్సిసి వంటి క్యాంపులను విద్యార్థులు ఉపయోగించుకోవాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఇ వి సి ఎం శాస్త్రి ,డాక్టర్ కె మమత, ఏఎన్ఎం సుహాసిని, రాధా , ఆశ కార్యకర్త అమరావతి ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఫ్రేమ్‌కి లైటింగ్ ఆత్మ: జగదీష్ బొమ్మిశెట్టి





హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: సినిమాటో గ్రఫీలో లైటింగ్ కీలక భూమిక పోషిస్తుందని, మానసిక స్థితి, భావోద్వేగాలను ప్రభావితం చేయగలదని, ప్రతి ఫ్రేమ్‌క లెట్టింగ్ ఆర్మగా పనిచేస్తుందని, కథను చెప్పడంలో సహకరిస్తుందని ప్రముఖ ఫోటోగ్రఫీ డైరెక్టర్ (డీవోపీ), సర్చువల్ సినిమాటోగ్రాఫర్ జగదీష్ బొమ్మిశెట్టి అన్నారు. ఆవుచర్ సహకారంతో, గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సెన్సెస్ (జీఎహెచ్ఎస్) లోని మీడియా స్టడీస్, విజువల్ కమ్యూనికేషన్స్, విభాగం ఆధ్వర్యంలో 'సినిమాటిక్ లైట్టింగ్' పై బుధవారం ఒకరోజు కార్యశాలను నిర్వహించారు. అందులో ముఖ్య వక్తగా పాల్గొన్న జగదీష్ చలనచిత్ర నిర్మాణంలో లెట్టింగ్లోని చిక్కులను విద్యార్థులకు వివరించి చెప్పారు. ఇందులో పాల్గొన్న వారి నెవుణ్యాలను మెరుగుపరచడంతో సాటు సినిమా ప్రయోజనాల కోసం బెట్టింగ్ డిజెన్లోని సూక్ష్మ నెవుణ్యాలను ప్రదర్శించి చూపాడు. వాస్తవిక ఉదాహరణం ద్వారా, ప్రయోగాత్మక కార్యకలాపాల ద్వారా విద్యార్థులు తమ ఫిల్మ్ ప్రాజెక్టుల కోసం లెట్టింగ్ ఎలా వినియోగించాలో తెలుసుకున్నారు. ఈ వరా ప్, లెట్టింగ్ వర్క్ వివిధ అంశాలను సృాఎజించడంతో పాటు ఇంటెలిజెంట్ బెట్టింగ్ పద్ధతులు, కలర్ గ్రేడింగ్ వంటిని వివరించారు. దృా ఎశ్యమానంగా ఆకర్షణీయమైన కథనాలను రూపొందించడంలో సమగ్ర నూర్గదర్శనాన్ని అందించారు. తొలుత, జీఎస్ఎహెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ గోస్మాన్ జోస్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యశాలను: ప్రారంభించారు. జగదీష్ తో పాటు ఆవుచర్ ప్రాంతీయ సేల్స్ మేనేజర్ శెను ముధు లను ఆయన సత్కరించారు. ఈ వర్క్ షాప్ ను అసిస్టెంట్ ప్రొఫెసర్ బి. సుజీవన్ కుమార్ సమన్వయం చేశారు.నందిని సంప్రదాయ నృాఎత్యం అందరినీ ఆకట్టుకుంది..

# ఆస్తి పన్ను వసూళ్లలో అగ్రస్థానంలో నిలిచిన బిల్ కలెక్టర్లకు సన్మానం




ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ : జి.హెచ్.యం.సి కమీషనర్ రోనాల్డ్ రోస్ బంజారా భవన్, బంజారా హిల్స్ యందు జోనల్ కమీషనర్లతో, డిప్యూటీ కమీషనర్లతో, సహాయక మున్సిపల్ కమీషనర్లతో, వాల్యుయేషన్ ఆఫీసుర్లులతో, టాక్స్ ఇన్స్పెక్టర్స్ లతో మరియు బిల్ కలెక్టర్లతో ఆర్థిక సంవత్సరం 2023 – 2024 ఆస్థి పన్ను వసూళ్ల మరియు ఎర్లీ బర్డ్ స్కీం వసూళ్ల పై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఆర్థిక సంవత్సరం 2023 – 2024 ఆస్థి పన్ను వసూళ్ల అగ్రస్థానం లో నిలిచిన డి. అర్చన, బిల్ కలెక్టర్, డాకెట్ నెంబర్.312 (బి.ఎన్. రెడ్డి నగర్) మరియు శ్రీ. ఎం. శివరాజ్, బిల్ కలెక్టర్, డాకెట్ నెంబర్.308 (హయత్ నగర్) లను శ్రీ. రోనాల్డ్ రోస్ కమీషనర్, జి.హెచ్.యం.సి గారు అభినందదిచడం జరిగింది మరియు సన్మానించి ప్రశంస పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమీషనర్ తిపర్తి యాదయ్య, వాల్యూవేషన్ అధికారి గడ్డం శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఎన్నారైలు మద్దతు - అమెరికాలోని వివిధ నగరాలలో కార్ల ర్యాలీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ చేవెళ్ళ లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి (కేవీఆర్)కి మద్దతుగా అమెరికాలోని వివిధ నగరాలలో కార్ల ర్యాలీ నిర్వహించారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాలు, చేవెళ్ళకు చెందిన ఎన్నారైలు వివిధ కార్యక్రమాలు చేస్తున్నారు. అందులో భాగంగా న్యూజెర్సీలోని ఎడిసన్ వంటి నగరాల్లో కేవీఆర్ కు మద్దతుగా తమ కుటుంబాలతో కలిసి భారీ కార్ ర్యాలీ చేశారు. టెక్సాస్‌లోని ఇర్వింగ్, ఆస్టిన్, కాలిఫోర్నియాలోని బే ఏరియాలో కూడా జరిగాయి. కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయం సాధించేందుకు ఎన్నారైలు తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, ఇరుగుపొరుగు వారికి ఓటింగ్ నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఓటు ప్రాధాన్యతను అందరికి తెలియజేస్తున్నారు. ఈ ర్యాలీలో పలువురు తమ అభిప్రాయాలు వెలిబుచ్చారు. భారతీయ జనతా పార్టీ సాధించబోయే నాలుగు వందల మంది ఎంపీల్లో మా ఎంపీ ఉండేలా కృాఎషి చేస్తున్నామని న్యూజెర్సీకి చెందిన విలాస్ జంబులా చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మళ్లీ అధికారం చేపట్టడం ఖాయమన్నారు. డల్లాస్ కు చెందిన ధర్మ్ మాట్లాడుతూ కేవీఆర్ స్థానిక అభ్యర్థి అన్నారు. స్థానిక



సమస్యలపై అవగాహన ఉంటుందన్నారు. డల్లాస్‌కు చెందిన రాకేష్ కంచాల మాట్లాడుతూ గతంలో ప్రతిపక్ష పార్టీలో ఉన్నప్పటికీ కేవీఆర్ అద్భుతాలు చేశారని చెప్పారు. ఇప్పుడు నరేంద్ర మోడీ అండతో మరింతగా అభివృాఎద్ధిపై దృాఎష్టి పెట్టగలరన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి అందుబాటులో ఉంటారన్నారు. ఆయన దాతృా ఎత్వం ఎనలేనిదన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్.. సాయి బాబా నగర్ కాలనిలో జరుగుతున్న రోడ్డు పనులను బుధవారం కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి పరిశీలించారు ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎప్పుడు ప్రజలకి అందుబాటులో ఉంటానని ప్రజా సమస్యల కోసం కృాఎషి చేస్తానని పేర్కొన్నారు..ఈ కార్యక్రమం లో కాప్రా కాంగ్రెస్ నాయకులూ మచ్చ శ్రీకాంత్ గౌడ్ ,హరీఫ్ ,అలీ ,సోమనాథ్ ,ప్రదీప్ ,సిడిక్ ,మూర్తిజ ,మాన్సింగ్ ,మధు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్టోరల్ బాండ్స్ భారతదేశంలో అతిపెద్ద కుంభకోణం

**● ఈడి, ఐటీ సంస్థలను ప్రయోగించి వెలాది కోట్ల దోపిడీకి పాల్పడ్డ బీజేపీ ● కార్పొరేట్ కంపెనీలను భయబ్రాంతులకు గురి చేసి దోచుకున్న మోడీ ప్రభుత్వం ● బీజేపీ పార్టీలోకి ఫిరాయించేలా విపక్ష సభ్యులపై ఒత్తిడి ● బీజేపీలో చేరితే ఈడి కేసులుండవు, అరెస్టులు ఉండవ్ ● బీజేపీ ఓటమి భయంతోనే అరవింద్ కేజ్రీవాల్ వంటి విపక్ష నేతల అరెస్ట్ ● ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆరోపణ**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి భారతదేశంలో జరిగిన అతిపెద్ద కుంభకోణం ఎలక్టోరల్ బాండ్స్ కుంభకోణమని, కార్పొరేట్ కంపెనీలపై ఈడి, సిబిఐ, ఐటీ సంస్థలను ప్రయోగించి వెలాది కోట్ల దోపిడీకి బీజేపీ పాల్పడిందని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆరోపించారు. లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, మహిళా విభాగం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హేమ జిల్లోజు, నర్సింగ్ యమున గౌడ్, అధికార ప్రతినిధి జావేద్ షరీఫ్, దివ్యంగ విభాగం కన్వీనర్ దర్శనం రమేష్, యువజన విభాగం అధ్యక్షులు విజయ్ ముల్లంగి, నేతలు కొడంగల్ శ్రీనివాస్, శివాజీ, మౌనిక లతోకలసి డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ.... ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్, ఇన్కమ్ ట్యాక్స్ డిపార్ట్మెంట్ లకు బీజేపీ పేటెంట్ ఇచ్చి కార్పొరేట్ కంపెనీలపై దాడులు చేయించి, భయబ్రాంతులకు గురి చేసి, కొంతమంది కార్పొరేట్ కంపెనీల యజమానులపై కేసులు పెట్టి అరెస్టులు చేయించిందని, వీటి నుండి నుండి తప్పించుకోవడానికి, ఈ కంపెనీలు ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేసి వేలాదికోట్లు బీజేపీకి కట్టబెట్టాయని తెలిపారు. దేశంలోని 41 కార్పొరేట్ గ్రూపులు మొత్తం 56 ఈడి, సిబిఐ మరియు ఐటి దాడులను ఎదుర్కొన్నాయని, బిజెపికి మొత్తం రూ.2,592 కోట్లు విరాళంగా ఇచ్చాయని,వీటిలో రూ.1,853 కోట్లు దాడుల తర్వాత ఇవ్వబడ్డాయని చెప్పారు. ఇటీవల విడుదలైన ఎలక్టోరల్ బాండ్ డేటా ప్రకారం 16 షెల్ కంపెనీలు రూ.543 కోట్ల విరాళాల్లో బీజేపీకి రూ.419 కోట్లు విరాళంగా ఇచ్చాయని గుర్తు చేసారు. కార్పొరేట్ కంపెనీల నుండి బీజేపీ దోచుకున్న వేలాదికోట్ల విరాళాలకు బదులుగా దేశంలోని 38 కార్పొరేట్ గ్రూపులకు రూ.3.8 లక్షల కోట్లను ప్రాజెక్టులు మరియు కాంట్రాక్టులు కట్టబెట్టి, కార్పొరేట్ కంపెనీల యజమానులపై ఈడి, ఐటీ సంస్థలు పెట్టిన కేసులను నీరుగార్చి, వారి బెయిళ్ల మంజూరులో మోడీ ప్రభుత్వం సహాయపడిందని అన్నారు. ఆరోబిందో ఫార్మా డైరెక్టర్ పి. శరత్ చంద్ర రెడ్డి, మద్యం వ్యాపారి మాగుంట రాఘవ రెడ్డి ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసు నుండి తప్పించుకోవడానికి తమ కంపెనీలనుండి కోట్ల రూపాయలను విరాళంగా ఇచ్చి ప్రతిఫలంగా బెయిల్ పొందారని, బీజేపీ లబ్దిదారుడైన పి. శరత్ చంద్ర రెడ్డి అప్రూవర్ గా మరి తనపై ఉన్న కేసులను మాఫీ చేయించుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని అయన వెల్లడించారు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పాత్ర ఏమిలేదని, ఈడీ కేసులో ఎలాంటి ఆధారాలు లేవని, బీజేపీకి రూ.55 కోట్లు విరాళంగా ఇచ్చిన పి. శరత్ చంద్ర రెడ్డి కి ఈడి బెయిల్ మంజూరు చేయించి, అప్రూవర్ గా మర్చి అరవింద్ కేజ్రీవాల్ కు వ్యతరేకంగా సాక్ష్యం ఇప్పించి కేజ్రీవాల్ను ట్రాప్ చేయండి, జైలు నుండి విముక్తి పొందండి అనే పథకాన్ని బిజెపి అమలు చేసిందని అయన పేర్కొన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అంటే ప్రధాని నరేంద్ర మోడీకి భయం పట్టుకుందని, 'ఇండియా' కూటమి తరఫున అరవింద్ కేజ్రీవాల్ వచ్చే లోక్ సభ ఎన్నికల్లో ప్రచారం చేస్తే బీజేపీ ఓటమి తప్పదని, మోడీ ఈడి ను ప్రయోగించి అరెస్ట్ చేయించాడని, అలాగే కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయడం, బీజేపీ లోకి ఫిరాయించేలా విపక్ష సభ్యులపై ఒత్తిడి తేవడం వంటి తీవ్ర చర్యలకు పూనుకోవడం మోడీ చేస్తున్నాడని, ఇవన్నీ ఓటమి భయంతోనే చేస్తున్నాడని, నిరంకుశవాదులు స్వాభావికంగా భయపడతారని అయన అన్నారు. బీజేపీ ఓటమి భయంతోనే ఎన్నికల ముందు ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఏ పాత్రలేని అరవింద్ కేజ్రీవాల్ ను జైలు లో ఇరికించిందని, ఇంకా చాలామంది విపక్ష నేతలను ఇరికించే ప్రయత్నం మోడీ ప్రభుత్వం చేస్తుందని, దేశ ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ను ఓడించి తగిన గుణపాఠం చెబుతారని డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్టెమ్ స్కిల్స్ ట్రైనింగ్



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ ః 50మంది బాలికలకు స్టెమ్ స్కిల్స్ ట్రైనింగ్ ఇచ్చారు. అర్థ్ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో జెడ్పీహెచ్ఎస్ మణికొండలో ఈ ట్రైనింగ్ ఇచ్చారు.స్టెమ్ అనగా సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ మ్యాథమేటిక్స్ సబ్జెక్టుపై ట్రైనింగ్ ఇచ్చారు. ఈ విద్యార్థులకు వెర్నియర్ కాలిపర్స్,స్క్రూగేజ్, కాన్కేవ్ కాన్వెక్స్ మిర్రర్స్ ఇతర పరికరాలపై ప్రాక్టికల్ ట్రైనింగ్ స్టెమ్ ఎక్స్పర్స్ కే.సంజీవ్కుమార్ ట్రైనింగ్ ఇచ్చారు. స్టెమ్ , లీప్– సోషల్ సైన్సెస్ ఎంటర్ప్రెన్యూయర్షిప్ ఇతర సబ్జెక్టు పై 7, 8 తరగతులు చదువుతున్న 430 బాలికలకు అవగాహన కల్పించారు.వీరి నుండి సైన్స్ పట్ల ఆసక్తిగల 50మంది బాలికలను ఎంపిక చేసారు.వీరికి స్టెమ్ ట్రైనింగ్ ఇస్తున్నారు.వీరికి పర్సనల్ స్టెమ్ కిట్ అందజేసారు.అందులో సైన్స్ మ్యాథమేటిక్స్ మొదలైన ప్రయోగాలు చేసే పరికరాలు ఈ కిట్ లో ఉంటాయి. వాళ్ళ అబ్జర్వేషన్స్ ను రికార్డు చేసుకునేందుకు రికార్డు బుక్ కూడా ఈ కిట్లో ఉంటుంది. ఐఐటీ హైదరాబాద్, మిథాని, బీడీఎల్, ఇతర సైంటిఫిక్సంస్థలకు తీసుకువెళ్తారు. స్టెమ్ ప్రాజెక్టు ద్వారా బాలికలకు సైన్స్ ట్రైనింగ్ ఇస్తూ వారి కెరీర్ను ప్రోత్సహించడమే సంస్థ లక్ష్యమని అర్థ్ డైరెక్టర్ సైకాలజిస్టు వనజా శ్రీపెరంబదూర్ పేర్కొన్నారు. 26సంవత్సరాలను అర్థ్సంస్థపూర్తిచేసుకుందని ఆమె తెలిపారు.బాలికలకు గ్రూప్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమానికి సియాటిల్( యూఎస్ఏ) లోని ఈఐకేఏ– (ఐకా)ఆర్గనైజేషన్ ఇద్దరు విద్యార్థులు (ఎన్ఆర్ఐ )నాగతన్మయి, విశ్వ క్సేన్ లు బర్త్డే ఫండింగ్ అందజేసారు. ఉన్నత విద్య, సాంకేతిక విద్యలో ఇలాంటి ట్రైనింగ్లు ఉపయోగపడ్తాయని ఎన్.నిరంజన్ స్కూల్ హెడ్మాస్టర్ తెలిపారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : అర్ధం చేసుకునే ప్రయత్నం చేసేకొద్ది బంధం బలపడుతుందని, అపార్ధం అధికమయ్యేకొద్ది, బంధం బలహీనపడుతుందని, అపార్ధాలకు తావులేని మీ దాంపత్యం అందరికీ ఆదర్శంతం కావాలని కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ నూతన వధూవరులను ఆశీర్వదించారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో జరిగిన వివాహ వేడుకల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 2022 సెలక్టెడ్ పోలీస్ కానిస్టేబుల్స్ అభ్యర్థులకు ఆర్డర్ కాపీలు అందజేయాలి



వనస్థలిపురం,మేజర్న్యూస్ః ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రతిష్టాత్మకంగా 2022వ సంవత్సరంలో నిర్వహించిన పరీక్షలలో సెలక్టయిన తమకు ఆపాయిమెంట్ ఆర్డర్ కాపీలు అందించి తమను ఆదుకోవాలని 2022 పోలీస్ కానిస్టేబుల్స్ సెలక్టడ్ అభ్యర్థులు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని కోరారు. కానిస్టేబుల్ రిక్రూట్మెంట్ అభ్యర్థులైన తమకు ఆర్డర్ కాపీలు అందక పోవడంతో తీవ్ర ఆందోళనలో ఉన్నామని వారు పేర్కొన్నారు. ఇటీవల ఆర్డర్ కాపీలు ఇచ్చిన వారు కాకుండా మిగిలిన 15 వందల పిసి అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి త్వరితగతిన న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. బుధవారం వనస్థలిపురం పనామా చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం కొన్ని కుంటి సాకులు చెబుతు తమకు ఆర్డర్ కాపీలు ఇవ్వకుండా తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. సెలక్టెడ్ కానిస్టేబుల్ అభ్యర్థులకు క్రిమినల్, సిఆర్పిసి, బైండోవర్, ముందస్తుఅరెస్టులు, డ్రంక్ అండ్ డ్రైవ్, పిట్టి కేసులు, విత్అవుట్ హెల్మెట్ డ్రైవింగ్, మాస్క్ పెట్టుకోకపోవడం తదితర చిన్నచిన్న కేసులను సాకులుగా చూపి తమకు ఆర్డర్ కాపీలు ఇవ్వకుండా తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు వాపోయారు. కోర్టు తమ కేసులను కొట్టి వేసినా కూడా తమకు ఆర్డర్ కాపీలు ఇవ్వకపోవడం పట్ల వారు ఆంధోళన వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమం కోసం కొత్తగా ఏర్పాటు అయిన ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం సెలక్టెడ్ కానిస్టేబుల్ అందరికి ఆర్డర్ కాపీలు అందజేసి వారి కుటుంబల్లో వెలుగులు నింపాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 2022 కానిస్టేబుల్ రిక్రూట్మెంట్ అభ్యర్ధులు సుమన్, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, వెంకటేష్, నాగరాజు, విజయ, అనురూప, విష్ణు, నరేష్, దత్తు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జాగ్రత్తలు పాటిద్దాం - వేసవి తాపం నుంచి ఉపశమనం పొందుదాం

### మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకరయ్య



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃమండతున్న ఎండల మూలంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు, సామాజీక సేవకులు చేపూరి శంకరయ్య సూచించారు. ఎండ తీవ్రతకు గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. కరోనా కష్ట కాలం మనకు ఎన్నో అనుభవాలను నేర్పిందని అందుకోసం ఆరోగ్య సంరక్షణ కోసం మనం నిపుణులు, వైద్యులు సూచించిన జాగ్రత్తలను పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ఉదయం 10 గంటల తర్వాత అత్యవసరం తప్ప బయటకు వెల్లకపోవడమే మంచిదని, ఒక వేళ వెళ్లినా గొడుగుతప్పని సరిగా వాడా లని, వదులైన తెల్లని, లేత రంగు కాటన్ నూలు వస్త్రాలు ధరించాలని, నెత్తిపై టోపి లేదా రుమాలు పెట్టుకోవాలని కోరారు. తరుచు నీరు సేవించడంతో పాటు మజ్జిగను ఎక్కువగా తీసుకోవాలన్నారు. ఒక వేళ వడదెబ్బకు గురైన వారిని చల్లని నీటిలో ముంచిన తడిగుడ్డతో శరీరం అంతా తుడుస్తు ఉండాలని, శరీర ఉష్ణోగ్రత 101 డిగ్రీల కంటె తక్కువ స్థాయికి వచ్చేవరకు ఫ్యాను కింద ఉంచాలని, ఆశించిన స్థాయిలో మార్పు లేని పక్షంలో దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని ఈ సందర్భంగా చేపూరి శంకరయ్య తెలియజేశారు.



కాప్రా, మేజర్ న్యూస్.. ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మల్లాపూర్ డివిజన్ లో దొడ్డి కొమరయ్య విగ్రహానికి ఉప్పల్ మాజీ శాసనసభ్యులు , రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నాథం, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వారంటీ లేని గ్యారంటీలతో ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు

## ఎమ్మెల్యే కేపీ



కొంపల్లి మేజర్ న్యూస్ : వారంటీ లేని గ్యారంటీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అనుభవలేమితో ప్రజలందరూ అవస్థలు పడుతున్నారని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కేపీ వివేకానంద అన్నారు. బుధవారం మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం చింతల్లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 127 - రంగారెడ్డి నగర్ డివిజన్ నాయకులు, కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, డివిజన్ కార్పొరేటర్ బి. విజయ శేఖర్ గౌడ్ లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్కాజ్గిరి లోని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తోడుగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీ ఉన్నట్లయితే రెట్టింపు వేగంతో అభివృద్ధి జరుగుతుందన్నారు. జాతీయ పార్టీలు వారి ప్రయోజనాల కోసం పనిచేస్తాయి తప్పా తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం పనిచేయవని అన్నారు. మన గొంతు వినిపించే నాయకుడు పార్లమెంట్లో ఉంటే మనకు వచ్చే నిధులను కొట్లాడి సాధించుకోవచ్చునని అన్నారు. జాతీయ పార్టీల అభ్యర్థులు ఉంటే వారు నాయకత్వం మాటలకు తల ఊపడం తప్పా చేసేది ఏమీ ఉండదన్నారు. పార్లమెంట్ ఎన్నికల విషయానికి వస్తే ఎన్నికల ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్లమెంట్లో బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలన్నారు.

**హుజురాబాద్ లో చెల్లని రూపాయి మల్కాజిగిరిలో ఎలా చెల్లుతుంది : రాగిడి లక్ష్మారెడ్డి**

అనంతరం ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్ లో చెల్లని రూపాయి మల్కాజిగిరిలో ఎలా చెల్లుతుందని అన్నారు. రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా పనిచేసిన సునీత మహేందర్ రెడ్డికి అసలు మల్కాజ్గిరి, మల్కాజిగిరి సమస్యలపై అవగాహన ఏమి ఉందన్నారు. ఎన్నికల్లో మల్కాజ్గిరి ఎంపీగా గెలిచిన రేవంత్ రెడ్డి ఏనాడైనా కుత్బుల్లాపూర్ కి వచ్చాడా...? ప్రజా సమస్యలు ఎప్పుడైనా తెలుసుకున్నారా.. ? అంటూ ప్రశ్నించారు. రాజకీయాల కోసం ఎన్నికలప్పుడు ప్రజల్లో తిరిగే నాయకులను కాకుండా ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమంతో నిత్యం ప్రజల్లో ఉంటూ కుత్బుల్లాపూర్ ను ఎంతో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే కేపీ. వివేకానందతో కలిసి పనిచేసేందుకు బిఆర్ఎస్ అభ్యర్థి అయిన తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### వేసవి తరగతుల నిర్వహణపై

# చర్యలు తీసుకోవాలి

- కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడీని అరికట్టాలి
- కార్పొరేట్ విద్యా నియంత్రణ జెఎసి చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు



వనస్థలిపురం,మేజర్ న్యూస్ః ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా వేసవి సెలవుల్లో కూడా తరగతులు నిర్వహిస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలపై తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేట్ విద్యా నియంత్రణ జెఎసి చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఫీజుల కోసం మండుటెండల్లో ఇంటర్ సెకండ్ ఇయర్ తరగతులు నిర్వహిస్తున్న కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలంటు విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి అన్యువల్ క్యాలెండర్ అకడమిక్ ఇయర్ విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్న నారాయణ, శ్రీ చైతన్య, ఎస్సార్ గాయత్రి కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్ ప్రవేశాల నోటిఫికేషన్ వెలువడకముందే ఆరు నెలల క్రితమే అక్రమ అడ్మిషన్లు పూర్తి చేశారని 10వ తరగతి ఫలితాలు రాకుండానే అడ్మిషన్లు ఎలా పూర్తిచేస్తారన్నారు. వినతి పత్రం స్వీకరించి స్పందించిన విద్యా శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ అయిన బుర్ర వెంకటేశం ఈ విషయంపై తక్షణమే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని చెన్నోజు శ్రీనివాసులు తెలిపారు.

# అందరికీ అందుబాటులో ఉంటా, అభివృద్ధికి పాటుపడతా

**- ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్ ప్రతి ఒక్కరు సైనికులుగా కదిలి పద్మారావు గౌడ్‌ని గెలిపించాలి - మాగంటి గోపీనాథ్**



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి సంబంధించి ఎం.ఎల్.ఏ మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో తన క్యాంప్ ఆఫీస్ లో అన్ని డివిజన్ ల భుత్ కమిటీ సభ్యులకు పత్రాలను అందజేసిన సికింద్రాబాద్ బి.ఆర్.ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్.... ఎం.పి అభ్యర్థి పద్మారావు గౌడ్ మాట్లాడుతూ గతంలో నేను మంత్రిగా ఉన్న సమయంలో , డిప్యూటీ స్పీకర్ గా ఉన్నప్పుడు ఎలా అయితే అందరుకి అందుబాటులో ఉన్నానో , ఇప్పుడు కూడా ఎం.పి గా గెలిచిన తర్వాత కూడా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధి అభివృద్ధి కి తోడ్పాటు పడతానని తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్త బాగా కష్టపడి గతంలో మన ప్రభుత్వం ఉన్నప్పుడు హైదరాబాద్ కు చేసిన అభివృద్ధి గురించి తెలియజేయాలని కోరారు. ఇప్పటికే హైదరాబాద్ వ్యాప్తంగా ఫ్లై ఓవర్ లు కావచ్చు , రోడ్లు , బస్తి దవాఖానలు ఏర్పాటు చేసి ప్రజలకు మరింత చేరువలో ఉన్నామని తెలిపారు... అనంతరం ఎం.ఎల్.ఏ మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ పద్మారావు గౌడ్ గారు అందరికి సుపరిచితుడు , ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే వ్యక్తి అని తెలిపారు. ప్రతి ఒక్కరు సైనికులు గా కదిలి మన ఎం.పి అభ్యర్థి పద్మారావు గౌడ్ గారిని గెలిపించుకోవాలని ప్రతి కార్యకర్తకు పిలువునిచ్చారు. ఒక్కొక్క కార్యకర్త వంద మంది చొప్పున కదిలి గడప గడప కు తిరుగుతూ సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో బిజెపి , కాంగ్రెస్ పార్టీ లు చేసిన పనులేంటో అడగాలని తెలిపారు....



# ప్రజల్లో సేవాభావం పెంపొందించాలి



ముషీరాబాద్ మెజర్ న్యూస్: ప్రజల్లో సేవా భావం పెరిగి మానవతా విలువలు పెంపొందించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని హాజీ సయ్యద్ మదార్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ ఇమామ్ అభిప్రాయపడ్డారు. చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగరంలోని గోల్కొండ, అమీర్పేట, షేక్ పేట, నాంపల్లి మోజంజాయి మార్కెట్ తదితర ప్రాంతాలలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని రంజాన్ కిట్లను పేద ముస్లిం కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇమామ్ మాట్లాడుతూ సమాజంలో ప్రముఖ స్థానాలలో ఉన్న వ్యక్తులు పేద ప్రజలకు సేవలు అందించడానికి ముందుకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. చారిటబుల్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు విద్యా, పేద ప్రజలకు ఆరోగ్య సేవలను అందిస్తున్నామని ఆయన వెల్లడించారు. రానున్న కాలంలో తమ తండ్రిగారి పేరు మీద ఉన్న చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ గౌరవ సలహాదారుడు ఎం నరసయ్య, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన సామాజిక కార్యకర్తలు రసూల్, మహమ్మద్ అబ్జల్, సలీం పాషా, జహురుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# దేవరూప్పుల విజయ్ కుమార్‌కు ఘనంగా జన్మదిన వేడుకలు

**అంబర్‌పేట్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో బర్త్ డే విషెస్**





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : అంబర్పేట్ సీనియర్ సిటిజెన్స్ గ్రూప్ ఆధ్వర్యంలో దేవరుప్పుల విజయ్ కుమార్ పుట్టినరోజును ఆయన స్వగృహంలో స్నేహితులందరూ కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులందరు శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విజయ్ కుమార్ మాట్లాడుతూ...మంచి స్నేహితులు ఉంటే అన్నీ ఉన్నట్లే అంటూ, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. తన పుట్టినరోజు స్నేహితుల మధ్య జరిగినందుకు విజయ్ కుమార్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమనికి దేవరుప్పుల ఆంజనేయులు , నక్క రమేష్, దేవరుప్పుల బాలకృష్ణ, దేవరుప్పుల కుమార్, వెంకటేశ్వర్లు ,మల్లేష్ గౌడ్, హంశరం, ఆర్టీసీ రాములు, పూజారి సోమయ్య, తండు అంజయ్య గౌడ్ , ఐలయ్య మిత్రబృందం పాల్గొన్నారు.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

## మైక్రోసాఫ్ట్ మాజీ ఎగ్జిక్యూటివ్ కెరుషన్ గోవేందర్

# రచించిన ఏజ్ ఆఫ్ ఏజెన్సీ పుస్తకావిష్కరణ




హైదరాబాద్, మేజర్‌న్యూస్: హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలోని టెలికాం నగర్‌లోని డెక్కన్ సెరాయ్ గ్రాండే హోటల్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో భారత సంతతికి చెందిన దక్షిణాఫ్రికా మాజీ మైక్రోసాఫ్ట్ ఎగ్జిక్యూటివ్ కెరుషన్ గోవేందర్ రచించిన ఏజ్ ఆఫ్ ఏజెన్సీ పుస్తకాన్ని ఆవిష్కరించారు. టెక్ట్రియాడ్ ఇంక్లో ప్రెసిడెంట్ అయిన భరణి కుమార్ అరోల్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ మాజీ సెక్రటరీ జనరల్, హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు; ప్రొఫెసర్ అతుల్ నేగి, స్కూల్ ఆఫ్ కంప్యూటర్ ఇన్ఫర్మేషన్ సైన్సెస్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ఠాకూర్ ఆంధ్రప్రదేశ్ మాజీ ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. లోతైన నకిలీలు, రూపొందించిన నకిలీ వీడియోల ప్రభావం ఈ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎలా ఉంటుంది అనే మీడియా ప్రశ్నకు సమాధానమిస్తూ, 100 కోట్ల జనాభా ఓటు వేయబోతున్న ప్రజాస్వామ్య పండుగలో కృత్రిమ మేధ ప్రభావం ఉండే అవకాశం ఉందని అన్నారు ప్రొఫెసర్ అతుల్ నేగి. డీప్ ఫేక్ ఏమిటో గుర్తించే సాంకేతికతలు ఉన్నందున దీని గురించి అనవసరంగా చింతించకండి. కంప్యూటర్ అక్షరాస్యులు, డిజిటల్ అవగాహన ఉన్న వ్యక్తులు ఏది డీప్‌ఫేక్ ఏది కాదు అని వేరు చేయగలిగినప్పటికీ, సామాన్య ప్రజలు ప్రభావితం కావచ్చు అని చెప్పారు. కెరుషన్ గోవేందర్‌కు భిన్నమైన అభిప్రాయం ఉంది. ల్యాప్‌టాప్ ఉన్న ఎవరైనా నమ్మదగిన డీప్‌ఫేక్లను తయారు చేయవచ్చు. కాబట్టి, దక్షిణాఫ్రికా, భారతదేశంలో ఎన్నికలు ఉన్నందున ప్రమాదం ఉంది. కానీ ముప్పు మాత్రం ఊహించనంత పెద్దగా ఉండకపోవచ్చు. దానిని నియంత్రించడం ద్వారా మాత్రమే పరిష్కరించడానికి మార్గం ఉంది. కానీ, దురదృష్టవశాత్తు, చట్టాల ద్వారా నియంత్రించడానికి చాలా ప్రభుత్వాలు ముందుకు సాగలేదు. చట్టం రావడానికి చాలా సమయం పడుతుందని మీకు తెలుసు, అప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో చాలా విషయాలు వేగంగా మారుతున్న తరుణంలో మారుతున్న వేగం ఒక సవాలు. రెండు ఏమి నియంత్రించాలి, మూడు ఎవరు నియంత్రిస్తారు. వారు ఎలా చేస్తారు. ని నియంత్రించాలంటే అది చట్టం ద్వారా చేయాలి. ఆ చట్టాన్ని ప్రవేశపెట్టిన సాధారణ పద్ధతుల్లో కాకుండా చట్టాన్ని తీసుకురావాలి అని నిపుణుడు మరియు ఏజ్ ఆఫ్ ఏజెన్సీ పుస్తక రచయిత కెరుషన్ గోవేందర్ అన్నారు. 2022, 2023 సంవత్సరాల్లో 30 బిలియన్ అమెరికన్ డాలర్లు నమోదైన సాఫ్ట్‌వేర్ ఎగుమతులలో హైదరాబాద్ దూసుకుపోతోందని, ఈ ఏడాది 25 శాతం వృద్ధిని సాధించే అవకాశం ఉందని భరణి కుమార్ అరోల్ పుస్తకాన్ని ఆవిష్కరించే ముందు సభను ఉద్దేశించి అన్నారు. ఉపాధి విషయానికొస్తే, ఇది ప్రత్యక్షంగా 9 లక్షల మందికి ఉపాధి కల్పిస్తుంది మరియు ప్రతి






ఉద్యోగి పరోక్షంగా మరో మూడు ఉద్యోగాలను సృష్టిస్తుంది. అంటే ఐటీ కారిడార్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా 36 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. ఉద్యోగాలను తీసివేస్తుందనే భయం ఉంది. 15 నుంచి 20% ఉద్యోగాలు తారుమారు కావచ్చని అంచనా. 10 సంవత్సరాల క్రితం డిమాండ్‌లో ఉన్న ఆ నైపుణ్యాలు ఇప్పుడు అసంబద్ధంగా మారాయి. ఒక ఎనేబుల్ చేస్తుంది. 2030 నాటికి, -ఆధారిత ఆర్థిక వ్యవస్థ విలువ 14 నుండి 15 బిలియన్ . ఇది అప్పటికి 30 నుండి 40% ఉద్యోగాలపై కూడా ప్రభావం చూపుతుంది.

ఒక నివేదిక ప్రకారం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాబోయే ఏడేళ్లలో భారతదేశ స్థూల దేశీయోత్పత్తికి 1.2-1.5 ట్రిలియన్లను జోడించగల సామర్థ్యాన్ని కలిగి ఉందని భరణి కుమార్ తెలిపారు. పెరుగుతున్న సాంకేతికతతో పాటు నేరాల సంక్లిష్టత కూడా పెరుగుతోందని ఆర్పి ఠాకూర్ అన్నారు. కంప్యూటర్లు ప్రవేశపెట్టక ముందు ఫోన్ ట్యాపింగ్ సులభం, గుర్తించడం కూడా సులభం. నేరాల నియంత్రణకు సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా ఉపయోగించాలి అన్నారు. ప్రొఫెసర్ అతుల్ నేగి ఏజ్ ఆఫ్ ఏజెన్సీ పుస్తకం యొక్క శీర్షిక ఎందుకు చాలా సముచితంగా ఉందో వివరించారు. మనము ఏజెన్సీ యుగంలో జీవిస్తున్నాము. మనకు ప్రతిచోటా ఏజెంట్లు ఉన్నారు. ఉదాహరణకు, మీ క్యాబ్ను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవడానికి ఏజెంట్లు ఉన్నారు. ఇతర సేవలు కూడా ఉన్నారు. మనం సాంకేతికంగా ఎంత అభివృద్ధి చెందినా, మానవత్వం గెలుస్తుంది అని తెలిపారు. ఏజ్ ఆఫ్ ఏజెన్సీ శక్తి ఉత్పాదకత, విజయానికి యొక్క సామర్థ్యాలను ఎలా ఉపయోగించాలో అంతర్దృష్టు లను అందిస్తుందని బాగా అర్థం చేసుకోవడం ద్వారా, మీరు వ్యక్తిగత వృద్ధికి, వ్యాపార విజయానికి శక్తివంతమైన సాధనంగా ఉపయోగించడం నేర్చుకుంటారు, అని రచయిత కెరుషన్ గోవేందర్ చెప్పారు. మాజీ మైక్రోసాఫ్ట్ ఎగ్జిక్యూటివ్, కెరుషన్ గోవేందర్ మానవ ఏజెన్సీ యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెబుతూ ని నిర్వీర్యం చేశాడు; మానవత్వం యొక్క అవసరాలతో మళ్లీ కనెక్ట్ అవ్వడం, ప్రపంచంలో డిఫరెన్సియేటర్‌గా సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను నేర్చుకోవడం.

భారతీయ మూలం-దక్షిణాఫ్రికాకు చెందిన గోవేందర్, గోపు బాల రెడ్డి ఛైర్మన్/మేనేజింగ్ డైరెక్టర్, క్యూరా ప్రైవేట్ లిమిటెడ్ ఆహ్వానం మేరకు నగరంలో ఉన్నారు. రచయిత ఒకప్పుడు క్యూరా జిఆర్సి ప్రైవేట్ లిమిటెడ్లో ఉద్యోగి, ఆపై నిష్క్రమించి మైక్రోసాఫ్ట్‌లో పనిచేశారు, ఇప్పుడు పుస్తక రచయిత కంపెనీకి సలహాదారు.

## హెచ్‌సిఎల్ జిగ్సా ఐదవ ఎడిషన్

# రిజిస్ట్రేషన్స్ ప్రారంభం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: హెచ్‌సిఎల్ ఒక యుఎస్ 13.1 బిలియన్ గ్లోబల్ కాంగ్లోమిరేట్ బుధవారం హెచ్‌సిఎల్ జిగ్సా యొక్క ఐదవ ఎడిషన్ రిజిస్ట్రేషన్స్‌ను లాంచ్ చేసింది. భారత దేశంలో అతిపెద్ద ఇబ్బందులను పరిష్కరించే ఎసెస్మెంట్ ప్లాట్‌ఫామ్ ఇప్పుడు తెరిచి ఉంది. ఈ పాన్-ఇండియా చొరవ, కఠినమైన మూల్యాంకన ప్రక్రియ ద్వారా వారి విమర్శనాత్మక ఆలోచనా సామర్థ్యాలను గుర్తించి వారికి ప్రతిఫలమివ్వడం ద్వారా భారత దేశంలోని అగ్రశ్రేణి యువ సమస్య పరిష్కారాల సంఘాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సంవత్సరొం హెచ్‌సిఎల్ జిగ్ సా 6 నుండి 9 తరగతుల వరకు అన్ని పాఠశాలల విద్యార్థులను ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు లేకుండా పోటీలో పాల్గొనడానికి ఆహ్వానిస్తోంది. ఆసక్తి గల విద్యార్థులు, పాఠశాలలు 31 జూలై 2024 లోపు ఠీఠీఠీ.జిఛిజ్జూజీజట్చ్రఠీ.ఛౌఝులో రిజిస్టర్ చేసుకోవడం ద్వారా తమ క్రీడలను సురక్షితంగా ఉంచుకోవచ్చు. ఐదవ ఎడిషన్ కోసం మొత్తం బహుమతి రూ.12 లక్షలు దీనితో పాటు, 150 మంది కంటే ఎక్కువ మంది పాల్గొనే పాఠశాలలు భారత దేశం యొక్క అగ్ర సమస్య-పరిష్కార పాఠశాలలుగా గుర్తించబడతాయి. చొరవను ప్రతిబింబిస్తూ హెచ్‌సిఎల్‌లో అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్, బ్రాండ్ హెడ్ రజిత్‌చందోలియా మాట్లాడుతూ "హెచ్‌సిఎల్‌లో నావిగేట్ చేయడానికి సరైన నైపుణ్యాలు, జ్ఞానంతో యువకులను గుర్తించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ సంవత్సరం కాంప్లిమెంటరీ రిజిస్ట్రేషన్‌ని అందించడానికి అడ్డంకులను ఛేదించడానికి, చేరికను పెంపొందించడానికి ఈ పరివర్తన కార్యక్రమంలో పాల్గొనేలా మరిన్ని పాఠశాలలు, విద్యార్థులను ప్రోత్సహించడాన్ని మేము సంతోషిస్తున్నామన్నారు.

## కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్లో మాజీ ఎస్ఓటి డిసిపి రాధా కిషన్ రావుపై కేసు నమోదు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : గతంలో అపార్ట్మెంట్ లో వ్యాపారం చేస్తున్న మునగపాటి సుదర్శన్ ను బెదిరించిన కేసులో హైదరాబాద్ మాజీ ఎస్ఓటి డిసిపి రాధా కిషన్ రావు పై కేసు నమోదైనట్లు కూకట్ పల్లి ఇన్స్పెక్టర్ కృాఎష్ణమోహన్ తెలిపారు. వివరాల్లోకి వెళితే కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధి విజయనగర్ కాలనీ ప్రాంతంలో నివసించే సుదర్శన్ తో పాటు రాజు, విశ్వనాథ్ అనే వ్యక్తులతో కలిసి ముగ్గురు కలిసి రియల్ ఎస్టేట్ చేసేవారు. వ్యాపారం సుమారు 60 లక్షల రూపాయల వ్యాపారం నిర్వహించగా వాటిలో 35 లక్షల రూపాయలు నష్టం వచ్చింది. రాజు విశ్వనాథ్ ఇద్దరు వ్యక్తులు కలిసి సుదర్శన్ ను 5 లక్షల రూపాయలు అదనంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయితే సుదర్శన్ ఇవ్వకపోవడంతో రాజు విశ్వనాథ్ ఇద్దరు కూడా ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసిస్తున్నాడంతో డిసిపి రాధా కిషన్ రావుకు ఫిర్యాదు చేశారు. వెంటనే రాధాకృాఎష్ణ రావు ఎస్ఓటి బృాఎందం సుదర్శన్ను సికింద్రాబాద్ ప్రాంతంలోని టాస్క్ ఫోర్స్ కార్యాలయానికి తీసుకువెళ్లి బాగా కొట్టడంతో పాటు రబ్బరుతో అనేకసార్లు కొట్టి 35 లక్షలు రూపాయలు మాజీ డిసిపి రాధా కిషన్ రావు డిమాండ్ చేయడంతో అప్పుడు ఒప్పుకున్నట్లు తెలుస్తుంది. కానీ ఇటీవల ఫోన్ టాపింగ్ కేసులో అరెస్ట్ విచారణ ఎదుర్కొంటున్న రాధా కిషన్ రావు పై మునగపాటి సుదర్శన్ కూకట్ పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఎఫైర్ నెంబర్ 348/2024 తో సిఆర్పిసి 364 క్లాస్ 1, 347, 324, ఐపిసి 109 రెడ్ విత్ 34 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు కూకట్ పల్లి ఇన్స్పెక్టర్ కృాఎష్ణమోహన్ తెలిపారు.

### ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించిన అదనపు పోలీసు బలగాలు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాబోవు లోక్‌సభ ఏన్నికల దృష్ట్యా ఏన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిసేందుకుగాను బుధవారం ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో అదనపు పోలీసు బలగాలతో ప్రత్యేకంగా ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ఫ్లాగ్ మార్చ్ శివాలయం టెంపుల్, ఏక్ మీనార్ మజీద్,మార్టినేట్ స్కూల్,బంధన్ ఫంక్షన్ హాల్, డయారా మార్కెట్,ఫిష్ మార్కెట్, రాంనగర్ చౌరస్తా. రాంనగర్ ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ.సి.పి. చిక్కడపల్లి,ఇన్‌స్పెక్టర్లు, 60 మంది సి.ఐ.ఎస్.ఎఫ్.,సిబ్బంది,14 మంది టి.ఎస్.ఎస్.పి.,పోలీసులు,ముషీరాబాద్ పోలీసులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించిన సి.సి.ఎస్. పోలీసు అధికారులు




హైదరాబాద్ సైబర్ క్రైమ్స్ డి.సి.పి. డి. కవిత ఆధ్వర్యంలో బుధవారం ఎస్.ఆర్.నగర్‌లోని హాస్టల్స్ ప్రాంతాల్లో ప్రత్యేకంగా సైబర్ క్రైమ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.సి.ఎస్. డి.సి.పి. డి. కవిత మాట్లాడుతూ ఓ.టి.పి. ఫ్రాడ్స్,ఇన్వెస్ట్‌మెంట్ ,జాబ్ ఫ్రాడ్స్,ఫెడెక్స్,సోషల్ మీడియా ఫ్రాడ్స్,ఇతర మోసాలు బాగా పెరిగిపోతున్నాయని,అందుకు అమాయకులే ఎంతో నష్టపోతున్నారని,ఇలాంటి మోసాలపట్ల యువత చాలా అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. ఏవరుకూడ రివీయల్ ఓటిపి,డెబిట్,క్రెడిట్ కార్డుల వ్యక్తిగత వివరాలను గుర్తు తెలియని వ్యక్తులు చెప్పవద్దన్నారు. తమ సిస్టమ్ ఆప్-టు - డేట్,సెక్యూర్ ఇంటర్నేట్ కనెక్షన్ ,స్ట్రాంగ్ పాస్‌వర్డ్‌ను వాడాలని,ఆవేర్ ఆఫ్ పాప్ -ఆప్స్ అండ్ ఫ్రాడులెంట్ ఈ-మెయిల్స్,ప్రొటెక్ట్ యూవర్ సెల్ఫ్ ఫ్రమ్ ఐడెంటిటీ థ్రెట్స్,మేనేజ్ యూవర్ సోషల్ మీడియా సెట్టింగ్స్ తదితరపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. తమ సంస్థలో పెట్టుబడి పెడితే, అత్యధికంగా లాభాలను పొందవచ్చునే వారి మాటలు ఏమాత్రం నమ్మవద్దని,మీ అమాయకత్వాన్ని చూసి, కొన్ని నెలలకే ఆ సంస్థలు బోర్డు తీసేసి పరారవుతారని, ఇలాంటి వారిపట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని ఆమె చెప్పారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ సైదులు,పోలీస్ టీమ్,సైబర్ క్రైమ్ పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# హైదరాబాదీలను ఆకర్షిస్తోన్న ఎగ్జిబిషన్

- భారతదేశంలోని అతిపెద్ద హస్తకళా ప్రదర్శన
- హునార్ మహోత్సవ్ 2024 ఉచిత ప్రవేశం
- చేతిపనులు, వంటకాలు, భారతదేశ సంస్కృతిని ప్రదర్శించే 12-రోజుల ప్రదర్శన
- రాబోయే ఉగాది, రంజాన్ పండుగల కోసం జంట నగరాలు
- శివారులతో పాటు జిల్లాల జిల్లాల నుండి తరలివస్తున్న కస్టమర్లు



హైదరాబాద్, మేజర్ న్యూస్: కళలు , వంటకాలు సంగీత సంగీత కలయికగా , ప్రస్తుతం సికింద్రాబాద్లోని జింఖానా గ్రౌండ్లో హునార్ మహోత్సవ్ జరుగుతోంది. అరుదైన కళాఖండాలు మరియు సాంస్కృతిక సమర్పణలతో సందర్శకులను ఆకట్టుకుంటుంది. చేతి వృత్తుల వారి కోసం ఒక స్థిరమైన వేదికను అందించడంతో పాటుగా వారిని ప్రోత్సహించడం, కాపాడటం కోసం అంకితం చేయబడిన ఈ కార్యక్రమం మార్చి 28 నుండి ఏప్రిల్ 8, 2024 వరకు జింఖానా గ్రౌండ్స్లో జరుగుతుంది. గాంధీ స్మృతి దర్శన్ సమితి (జి ఎస్ డి ఎస్), న్యూఢిల్లీ సహకారంతో నిర్వహిస్తున్న హునార్ మహోత్సవ్ భారతదేశం యొక్క మహోన్నత హస్తకళలు, వంటకాలు మరియు సంస్కృతి యొక్క శక్తివంతమైన ప్రదర్శనను అందిస్తోంది. ఈ మహోత్సవంలో ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, ఢిల్లీ, గుజరాత్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ-కశ్మీర్, జార్ఖండ్, ఒడిశా, పుదుచ్చేరి, పంజాబ్, రాజస్థాన్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్ తదితర 25 రాష్ట్రాలు/ కేంద్ర ప్రాంతాల నుండి 350 కంటే ఎక్కువ మంది కళాకారులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమానికి వచ్చే సందర్శకులు అప్లిక్ వర్క్, డ్రై ఫ్లవర్స్, జనపనార-చెరకు వస్తువులు, ఇత్తడి వస్తువులు , మట్టి బొమ్మలు, అజ్రఖ్ బ్లాక్ ప్రింట్, ష్మినా షాల్స్ , ఖాదీ ఉత్పత్తులు, చెక్క ఫర్నిచర్, చందేరీ సిల్క్, రాజస్థానీ ఆభరణాలు, ఫుల్కారీ, లెదర్ ఉత్పత్తులు సహా అనేక ఉత్పత్తులు వీక్షించవచ్చు . ప్రదర్శనలో ఉన్న హస్తకళను చూసి ఆశ్చర్యపోవడంతో పాటు, సందర్శకులు ఫుడ్ కోర్ట్ లో భారతదేశంలోని ప్రతి ప్రాంతం నుండి సాంప్రదాయ రుచికరమైన వంటకాలతో విభిన్న రుచులను ఆస్వాదించవచ్చు. ఈ కార్యక్రమంలో ఉల్లాసమైన దాండియా నైట్ కూడా ఉంది, ఇది పండుగ వాతావరణాన్ని జోడిస్తుంది హాజరైన వారందరికీ మరపురాని అనుభూతిని అందిస్తుంది.

# కొత్త వర్టికల్ ట్రీట్ మెంట్ ప్లాంట్ల నిర్మాణం

## స్థలాన్ని పరిశీలించిన ఎండీ సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):గండిపేట్, కోకాపేట్, పుప్పాలగూడ తదితర ప్రాంతాల్లో మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా నూతనంగా అత్యాధునిక వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాంతాల్లోని ప్రజలకు నీటి ఊరట కలిగించేలా ఈ చర్యలు చేపట్టనుంది. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ రిజర్వాయర్ల నుంచి అదనంగా సరఫరా చేసే నీటిని శుద్ధి చేయడానికి గండిపేట్ కాండూట్ మీద ఈ వర్టికల్ వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్లను నిర్మిస్తారు.

బుధవారం రోజున గండిపేట్ కాండూట్ మీద గండిపేట్, కోకాపేట్, పుప్పాలగూడ ప్రాంతాల్లో 3 ఎమ్ఎల్డీల సామర్థ్యం కలిగిన 3 అత్యాధునిక వర్టికల్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లను నిర్మించడానికి అనువైన స్థలాన్ని ఎండీ సుదర్శన్ రెడ్డి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. ఓఆర్ఆర్ పరిధిలో భూగర్భ జలాలు అడుగంటిపోవడం వల్లే జలమండలి ట్యాంకర్లకు డిమాండ్ ఏర్పడిందన్నారు. గండిపేట్, కోకాపేట్, పుప్పాలగూడ సమీప ప్రాంతాల్లో అదనంగా 9 ఎంఎల్డీల మంచి నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ ప్రాంతాల్లో వాటర్ ట్యాంకర్లను రోజూ 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా ఫిల్లింగ్ స్టేషన్లు ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు.

**★హైదరాబాద్ ప్రజలకు సరిపడా తాగునీరు సరఫరా చేస్తాం!**హైదరాబాద్ మహా నగరంలో తాగునీటి సరఫరాకు కొరత లేదని జలమండలి పునరుద్ఘాటిస్తోంది. ప్రస్తుతం నగరానికి నాగార్జున సాగర్, ఎల్లంపల్లి, మంజీరా, సింగూరు నుంచి నీరు సరఫరా జరుగుతోంది. ఇవే కాకుండా జంట జలాశయాలైన హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ నుంచి కూడా నీరు సరఫరా చేస్తున్నారు.

**క్రమ.సంఖ్య జలాశయం పేరు, సరఫరా చేస్తున్న నీరు (ఎంఎల్డీలలో),**

1 ఉస్మాన్ సాగర్, 91.00 2 హిమాయత్ సాగర్, 12.32 , 3 సింగూరు, మంజీరా, 460.00 , 4 కృష్ణా ఫేజ్- 1, 2, 3, 1254.33

5 గోదావరి ఫేజ్-1, 741.45, మొత్తం: 2559.00

**★నీటి సరఫరా ఇలా..**ఇందులో నుంచి జీహెచ్ఎంసీ ప్రాంతానికి 1082.62 ఎంఎల్డీ, జీహెచ్ఎంసీ అవతల ప్రాంతాలకు 1049.58 ఎంఎల్డీలు, ఓఆర్ఆర్ వరకు ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, గ్రామపంచాయతీలు, గేటెడ్ కమ్యూనిటీలు, కాలనీలకు 277.21 ఎంఎల్డీలు, మిషన్ భగీరథ కోసం 149.47 ఎంఎల్డీల నీరు సరఫరా చేస్తున్నారు.

హైదరాబాద్ సమీపంలో ఉన్న ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాల్లో సమృద్ధిగా నీటి లభ్యత ఉంది. పైన పేర్కొన్న జలాశయాల నుంచి ప్రస్తుతం మొత్తం 2409.53 ఎంఎల్డీల నీరు సరఫరా జరుగుతోంది. గతేడాది ఇదే రోజు 2270 ఎంఎల్డీల నీరు సరఫరా చేశారు. అంటే ఈ ఏడాది అదనంగా 139.53 ఎంఎల్డీల నీరు సరఫరా చేస్తున్నారు.

**★నాగార్జున సాగర్,,** నాగార్జున సాగర్ లో ఈ రోజు (03.04.204) వరకు 136.47 టీఎంసీల నీరు ఉంది. 131.66 టీఎంసీల వరకు డెడ్ స్టోరేజీ లభ్యత ఉంది. డెట్ స్టోరేజీ ఉన్నా.. 4.81 టీఎంసీల నీరు వాడుకోవచ్చు. హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం 4 నెలలకు గానూ 5.60 టీఎంసీల నీరు అవసరం.

**★ఎల్లంపల్లి రిజర్వాయర్..** ఎల్లంపల్లి రిజర్వాయర్ లో నేడు (03.04.204) 7.71 టీఎంసీల నీరుంది. 3.31 టీఎంసీల వరకు డెడ్ స్టోరేజీ లభ్యత ఉంది. డెట్ స్టోరేజీ ఉన్నా.. 4.40 టీఎంసీల నీరు వాడుకోవచ్చు. హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం 4 నెలలకు గానూ 3.33 టీఎంసీల నీరు అవసరం.

**★ఎమర్జెన్సీ పంపింగ్ కు ఏర్పాట్లు..** ప్రస్తుతం పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఎమర్జెన్సీ పంపింగ్ కు జలమండలి ఇప్పటికే ఏర్పాట్లు చేసింది. నాగార్జున సాగర్ నుంచి ఈ నెల 15 నుంచి.. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మే 1 నుంచి ఎమర్జెన్సీ పంపింగ్ చేయనుంది. **★ట్యాంకర్ సరఫరా..** ట్యాంకర్ డిమాండ్ ఏర్పడటానికి గల కారణాలు తెలుసుకోవడానికి జలమండలి సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో హైదరాబాద్ లో భూగర్భ జలాలు అడుగంటిపోవడమే కారణమని తేలింది. అలాగే భూగర్భ జలాల శాఖ కూడాఇదే విషయాన్ని వెల్లడించింది. ట్యాంకర్ బుక్ చేసే



వినియోగదారులకు నీరు సరఫరా చేసేందుకు జలమండలి సిబ్బంది రాత్రంబగళ్లు పనిచేస్తున్నారు. ట్యాంకర్ డిమాండ్ నగరమంతా కాదు కానీ.. పశ్చిమ ప్రాంతాలైన మణికొండ, గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్, కూకట్ పల్లి, జూబ్లీ హిల్స్, బంజారాహిల్స్ లోనే అధికంగా ఏర్పడింది. ఇక ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా విషయానికి వస్తే.. ప్రస్తుతం 644 ట్యాంకర్లు సేవలు అందిస్తున్నాయి. నిన్న ఒక్కరోజు 6593 ట్రిప్పుల నీరు సరఫరా చేశారు.

**★సవాళ్లు అధిగమించి..**తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న మిషన్ భగీరథ పైప్ లైన్ నిర్మాణం పూర్తి కాలేదు కాబట్టి.. గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై పథకంలో నుంచి నీరు సరఫరా చేస్తున్నారు. ఈ రోజు కూడా మిషన్ భగీరథ పరిధిలోని ప్రాంతాలైన గజ్వేల్, ఆలేరు, భువనగిరి, మేడ్చల్ ప్రాంతాలకు 149.47 ఎంఎల్డీల నీరు సరఫరా చేశారు.గతేడాది జంట జలాశయాల నుంచి నీరు వాడుకునేందుకు అనుమతి లేకపోవడం. దీని వల్ల 4 ఎంజీడీల నీరు మాత్రమే వాడుకున్నారు. ప్రస్తుతం ఈ జలాశయాల నుంచి 24 ఎంజీడీల నీరు సరఫరా చేశారు. మే నెలలో 40 ఎంజీడీల నీరు వాడుకునేందుకు జలమండలి ప్లాన్ చేస్తోంది.

**★సుంకిశాల ప్రాజెక్టు..**సుంకిశాల ప్రాజెక్టు నిర్మాణం ప్రస్తుతం వేగంగా జరుగుతోంది. త్వరలోనే పనులు పూర్తి చేసి ఈ ఏడాది డిసెంబర్ నాటికి అందుబాటులోకి తీసుకు వస్తారు. జలమండలి పరిధిలోని సుదూర ప్రాంతాల్లో ఉన్న అన్ని రిజర్వాయర్ల నుంచి ఎంతో వ్యయప్రయాసలకోర్చి హైదరాబాద్ మహానగరానికి పైపు లైన్ల ద్వారా తాగునీరు సరఫరా చేస్తోంది. అంతేకాకుండా.. అవసరమైన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా కూడా తాగు నీరందిస్తోంది.

### పార్లమెంట్ ఎన్నికలపై ప్రత్యేకంగా నిర్వహించిన సమన్వయ సమావేశంలో పాల్గొన్న ఐపిఎస్, ఐఏఎస్ అధికారులు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః హైదరాబాద్ జిల్లా పరిధిలోగల హైదరాబాద్,సికింద్రాబాద్ లోక్సభ నియోజకవర్గాల్లో ఏన్నికల నిర్వహణలో బుధవారం బంజారహిల్స్లోని నగర పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బల్దియా కమీషనర్ రోనాల్డ్ రోస్,హైదరాబాద్ జిల్లా కలెక్టర్,హైదరాబాద్ లోక్సభ ఆర్.ఓ. అనుదీప్ దురిశెట్టి,సికింద్రాబాద్ లోక్సభ ఆర్.ఓ. హేమంత్ కేశవ్ పాటిల్,అదనపు పోలీస్ కమీషనర్ విక్రమ్సింగ్ మాన్తోపాటు పలువురు డి.సి.పి.లు,అదనపు నోడల్ అధికారులు,సబ్ నోడల్ అధికారులు,అసెంబ్లీ నియోజకవర్గాల ఆర్.ఓ.లు,ఏ.ఆర్.ఓ.లు పాల్గొని,లోక్సభ ఏన్నికల్లో తీసుకోవల్సిన అన్ని జాగ్రత్తలు,ఏన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విషయంపై ప్రత్యేకంగా చర్చించారు.

## రియల్ మీ12ఎక్స్ 5జి, ఎంట్రీ-లెవల్ 5 కిల్లర్‌ను కేవలం 10,999 రూపాయల నుండి ఆవిష్కరణ



హైదరాబాద్, మేజర్ న్యూస్: - భారతదేశవు అత్యంత విశ్వసనీయ స్మార్ట్ఫోన్ సర్వీస్ ప్రొవైడర్ అయిన రియల్ మీ, 12ఎక్స్ 5జి ఇండియా యొక్క మొదటి 45 వాట్ల సూపర్ వి ఓ ఓ సి ఛార్జర్ తో 5000 ఎంఏహెచ్ బ్యాటరీ తో ఉన్న పెద్ద విభాగం. ఇది మీడియా టెక్ డిమెన్సిటీ 6100 + 5 జి చిప్ సెట్, విభాగంలో మొదటి వేపర్ ఛాంబర్ కూలింగ్ సిస్టమ్ ను కలిగి ఉంది. ఇది ఎయిర్ గెస్చర్ ఫీచర్ ను ఈ విభాగంలో పరిచయం చేస్తుంది రియల్ మీ 12ఎక్స్ 5జి యొక్క ఎర్లీ బర్డ్ అమ్మకం ఏప్రిల్ 2 2024 నుంచి సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు మరియు ప్రత్యేక అమ్మకం 5 ఏప్రిల్ 2024 నుంచి మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు రియల్ మీ డాట్ కాం మరియు ఫ్లిప్కార్ట్ లో అందుబాటులో ఉంటుంది. రియల్ మీ 12ఎక్స్ 5జి ( 4జిబి+ 128జిబి) కొనుగోలుదారులు బ్యాంక్ ఆఫర్ లను ఉపయోగించి 1000 రూపాయల తగ్గింపు ను, రియల్ మీ 12ఎక్స్ 5జి (6జిబి+ 128జిబి) కొనుగోలుదారులు 500 రూపాయల తగ్గింపు తో 1000 రూపాయల బ్యాంక్ ఆఫర్ ను రియల్ మీ డాట్ కాం మరియు ఫ్లిప్ కార్ట్ లో పొందవచ్చు.సెగ్మెంట్-ఫస్ట్ వేపర్ ఛాంబర్ కూలింగ్ సిస్టమ్★ని కలిగి ఉంది. దీని ఫ్యాషన్-ప్రేరేపిత డిజైన్లో కేవలం 7.69 మిమీ కొలిచే సూపర్ స్లిమ్ బాడీ ఉంది.ఎంట్రీ-లెవల్ 5జీ కిల్లర్గా ఈ స్మార్ట్ఫోన్ దూకుడు ధర వద్ద అధునాతన ఫీచర్లను అందించడం ద్వారా ఎంట్రీ-లెవల్ మార్కెట్కు అం...తరాయం కలిగించడానికి సిద్ధంగా ఉంది.

## నాట్యం

నిహారిక మనోజ్ఞ గాయత్రి ఇషికా అక్షిత హాసిని యశస్వి సహస్ర నిశిత శ్రద్ధ..బాలలు త్యాగరాయ సభలో తమ సంప్రదాయ నాట్యాలతో అలరించారు:ముషీరాబాద్ మెజర్ న్యూస్

